

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం



కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 299 మంగళవారం, నవంబర్ 17 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

పాత ధాన్యం పక్కదారి.. కొత్త బియ్యంతో మిల్లర్ల మాయాజాలం!

- సీఎంఆర్‌లో సరికొత్త దందా..
- పాత నిల్వల స్థానంలో కొత్త ధాన్యంతో మిల్లింగ్!
- ఒక్కో ఏసీకేకు రూ.4 నుంచి 5 లక్షల వరకు అక్రమ లాభం? అధికారుల పాత్రపైనా అనుమానాలు.. సీఐడీ, విజిలెన్స్ నిఘా



పెద్దపల్లి జోర్దార్ నిఘా విభాగం

పౌరసరఫరాల శాఖలో సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారింది. గత సీజన్‌లో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేయాల్సిన కొందరు మిల్లర్లు ఆ నిల్వలను బహిరంగ మార్కెట్లో విక్రయించి, వాటి స్థానంలో ప్రస్తుత సీజన్‌లో కొనుగోలు చేసిన కొత్త ధాన్యంతో బియ్యం తయారు చేసి ప్రభుత్వానికి అప్పగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాత ధాన్యం విలువ, కొత్త ధాన్యం విలువ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఆసరాగా చేసుకొని భారీగా లబ్ధి పొందుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారం పెద్దపల్లి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. 2025-26 వానాకాలం సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ కింద కేటాయించిన సన్న రకం ధాన్యాన్ని కొందరు మిల్లర్లు మిల్లింగ్ చేసి బహిరంగ మార్కెట్‌తోపాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు తరలించి విక్రయించినట్లు ఆరోపణలున్నాయి. ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యం విషయంలో ఏర్పడిన లోటును పూడ్చేందుకు 2026-27 వానాకాలం సీజన్‌లో రైతుల నుంచి కొత్త ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఈ ధాన్యాన్ని మిల్లుల్లో కొద్దిసేపు ఆరబెట్టి మిల్లింగ్ అనంతరం పాత సీజన్‌కు సంబంధించిన బియ్యంగా పౌరసరఫరాల శాఖకు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ధరల వ్యత్యాసమే లాభాల బాట!

ఈ వ్యవహారంలో పాత, కొత్త బియ్యం ధరల మధ్య వ్యత్యాసమే కీలకంగా మారినట్లు తెలుస్తోంది. మార్కెట్లో పాత బియ్యం క్వింటాలు రూ.7 వేల నుంచి రూ.7,500 వరకు పలుకుతుండగా, కొత్త బియ్యం ధర రూ.4,800 నుంచి రూ.5 వేల వరకు ఉన్నట్లు సమాచారం. ఈ ధరల తేడాను తమకు అనుకూలంగా మలుచుకుంటూ ఒక్కో ఏసీకేకు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు లాభం పొందుతున్నారనే ఆరోపణలు మిల్లర్ల వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఒక ఏసీకే కింద 433 క్వింటాళ్ల ధాన్యానికి సుమారు 290 క్వింటాళ్ల బియ్యం రావాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ఈ లెక్కల ప్రకారం అక్రమాలు జరిగాయా లేదా అన్నది అధికారుల తనిఖీల్లో తేలాల్సి ఉంది.

84,100 టన్నుల బియ్యం.. నిల్వల లెక్కలెక్కడ?

పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వానికి సుమారు లక్ష టన్నుల ధాన్యం కేటాయింపులు జరగాల్సి ఉండగా, మిల్లర్లు 84,100 టన్నుల బియ్యం అప్పగించాల్సి ఉన్నట్లు సమాచారం. ఇంత భారీ మొత్తంలో సీఎంఆర్ బకాయిలు ఉన్న నేపథ్యంలో మిల్లుల వారీగా ధాన్యం కేటాయింపులు, మిల్లింగ్ వివరాలు, గోదాములకు చేరిన బియ్యం, ప్రస్తుతం మిల్లుల్లో ఉన్న నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. రాఘవాపూర్, బంధంపల్లి, సుద్దాల-1, సుద్దాల-3, కాట్నపల్లి ప్రాంతాల్లోని ప్రభుత్వ గోదాములకు బియ్యం తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అసలు ఏ సీజన్‌కు సంబంధించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేశారు? ఏ సీజన్ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించారు? అన్నది పరిశీలిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

మిల్లర్లతో అధికారుల కుమ్మక్కు?

సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టకుండా నిరంతరం పర్యవేక్షించాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. మిల్లర్లు అందించే రికార్డుల ఆధారంగానే లెక్కలు సరిపెడుతున్నారని, నిల్వల్లో తేడాలు ఉన్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు, మిల్లర్ల మధ్య మామూళ్ల వ్యవహారాలు ఉన్నాయనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది.

సీఐడీ, విజిలెన్స్ దృష్టి సారించాలి!

ఈ వ్యవహారంపై ఇప్పటికే ఫిర్యాదులు అందడంతో సీఐడీ, విజిలెన్స్ విభాగాలు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. స్థానిక అధికారులపై ఆధారపడకుండా ప్రత్యేక బృందాలను నియమించి ప్రతి రైస్‌మిల్లులో తనిఖీలు నిర్వహించాలనే డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. గత సీజన్‌లో కేటాయించిన ధాన్యం ఎంత? దానికి సంబంధించిన బియ్యం ఎంత మేరకు అప్పగించారు? ప్రస్తుతం ఉన్న నిల్వలు రికార్డులతో సరిపోతున్నాయా? కొత్త ధాన్యంతో తయారైన బియ్యాన్ని పాత బకాయిల కింద స్వీకరించారా? అన్న అంశాలపై లోతైన విచారణ జరగాలి. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత మిల్లర్లు, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సన్న బియ్యం స్థానంలో దొడ్డు బియ్యం సరఫరా వ్యవహారం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో తాజాగా బయటపడుతున్న ఆరోపణలు పౌరసరఫరాల శాఖ పర్యవేక్షణ తీరుపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

చనిపోయిన వారికీ లేబర్ కార్డులు..

బీమా సొమ్ముకు గాలం!

మరణించిన మూడేళ్ల తర్వాత మళ్లీ డెత్ సర్టిఫికెట్లు సృష్టించారంటూ ఆరోపణలు

అధికారులు, దళారుల కుమ్మక్కుతో పరిహారం పక్కదారి పట్టిందంటున్న బాధితులు




సిరిసిల్ల జోర్దార్ ప్రతినిధి చనిపోయిన వ్యక్తి పేరుతో ఏడాది తర్వాత లేబర్ కార్డు ఎలా జారీ అయింది? మూడేళ్ల తర్వాత మరో మరణ ధ్రువీకరణ పత్రం ఎలా వచ్చింది? రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెలుగుచూసిన బీమా అక్రమాల ఆరోపణలు అధికారుల పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. బోయినపల్లి మండలం నీలోజిపల్లికి చెందిన రెండు కుటుంబాలు తమకు రావాల్సిన బీమా పరిహారాన్ని దళారులు కాజేశారని ఆరోపించాయి. ఒకరి పేరుతో రూ.6.30 లక్షలు, మరొకరి పేరుతో రూ.1.30 లక్షల బీమా వ్యవహారంలో అక్రమాలు జరిగాయని పేర్కొన్నాయి. ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాయి. బీమా క్లెయిమ్‌లను ఎవరు ఆమోదించారు? సొమ్ము ఎవరి ఖాతాల్లో జమైంది? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

అడ్డగోలు అసౌకర్యాల మధ్య అద్భుతమైన వైద్యులు ఎలా తయారవుతారు?

- తెలంగాణలో మెడికల్ కాలేజీల్లో సమస్యల విషవలయం
- అవసరానికి మించి కాలేజీల ఏర్పాటు.. మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం
- అద్దె భవనాల్లో తరగతులు.. హాస్టళ్లు, ల్యాబ్‌లు లేక విద్యార్థుల అవస్థలు
- వేల కోట్ల రూపాయలు మంజూరైనా పూర్తికాని నిర్మాణాలు
- ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని పాలకులు

హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి



మారుమూల ప్రాంతాల విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో తెలంగాణలో ఏర్పాటు చేసిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కనీస మౌలిక సదుపాయాలు లేక సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన మరో 9 కాలేజీల్లోనూ విద్యార్థులకు సరైన వసతులు అందడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అద్దె భవనాల్లోనే తరగతులు కొనసాగుతుండటంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవసరమైన తరగతి గదులు, హాస్టల్ వసతి, రవాణా సౌకర్యాలు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక వసతులు లేక అరకొర సదుపాయాల మధ్య వైద్య విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొంది.

మూడు విడతల్లో వేల కోట్ల నిధులు మంజూరు

రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం కోసం ప్రభుత్వం మూడు విడతల్లో భారీగా నిధులు మంజూరు చేసింది. మొదటి విడతలో కొత్తగూడెం, మహబూబాబాద్, జగిత్యాల, నాగర్‌కర్నూల్, సంగారెడ్డి, వనపర్తి, మంచిర్యాల, రామగుండం మెడికల్ కాలేజీల నిర్మాణానికి ఒక్కో కాలేజీకి రూ.510 కోట్ల చొప్పున మొత్తం రూ.4,080 కోట్లు కేటాయిస్తూ 2021 జూన్, 2023 జూన్ నెలల్లో జీవోలు జారీ చేసింది.రెండో విడతలో రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీం ఆసిఫాబాద్, జనగామ, నిర్మల్ మెడికల్ కాలేజీల నిర్మాణానికి రూ.1,645 కోట్లు మంజూరు చేస్తూ 2023 అక్టోబర్ 6న ప్రభుత్వం జీవో జారీ చేసింది.మూడో విడతలో గద్వాల, నారాయణపేట, ములుగు, నర్సంపేట, మెదక్, యాదాద్రి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీల నిర్మాణానికి రూ.1,447 కోట్లు కేటాయిస్తూ 2024 డిసెంబర్ 23న జీవో విడుదల చేసింది. వీటితో పాటు కొడంగల్ మెడికల్ కాలేజీ నిర్మాణానికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

నిధులున్నా నత్తనడకన నిర్మాణాలు

కోట్లాది రూపాయల నిధులు మంజూరైనప్పటికీ నిర్మాణ పనులకు సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల భవనాల నిర్మాణాలు ఆశించిన వేగంతో సాగడం లేదు. అనేక కాలేజీల్లో ఇప్పటికీ నిర్మాణ పనులు పూర్తికాకపోగా, కనీసం సగం కాలేజీల నిర్మాణాలు కూడా పూర్తిస్థాయికి చేరుకోని పరిస్థితి నెలకొంది. దీంతో అద్దె భవనాల్లోనే విద్యా కార్యక్రమాలు కొనసాగించాల్సి వస్తోంది.

ఆందోళన చేస్తున్నా స్పందన ఏదీ?

కాలేజీల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని మెడికల్ విద్యార్థులు, జూనియర్ డాక్టర్ల సంఘం నాయకులు కొన్నేళ్లుగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ విద్యార్థుల సమస్యలు ఆశించిన స్థాయిలో పరిష్కారం కావడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. మెడికల్ కాలేజీల సంఖ్య పెంచడమే కాకుండా వాటికి అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా సమకూర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు.సరైన తరగతి గదులు, ప్రయోగశాలలు, హాస్టళ్లు, ఇతర వసతులు కల్పించకుండా వైద్య విద్య నాణ్యతను ఎలా పెంచుతారని ప్రశ్నిస్తున్నారు. అడ్డగోలు అసౌకర్యాల మధ్య చదువుకుంటున్న విద్యార్థుల నుంచి నాణ్యమైన వైద్యులను ఎలా ఆశించగలమని నిలదీస్తున్నారు. పాలకులు ఇప్పటికైనా స్పందించి పెండింగ్ నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జూనియర్ డాక్టర్ల సంఘం నాయకులు, వైద్య విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

కరీంనగర్ సివిల్ సప్లైస్‌లో 'కొత్త' బియ్యం దందా!.. పాత ధాన్యం మాయం చేసి కొత్త సన్న బియ్యం అంటగడుతున్న మిల్లర్లు

- మామూళ్ల మత్తులో టెక్నికల్ అసిస్టెంట్లు.. రేషన్ లబ్ధిదారులకు ముద్దవనున్న బియ్యం
- గోదాముల్లోని నిల్వలపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరిపించాలని డిమాండ్



(కరీంనగర్, జోర్దార్ ప్రతినిధి నవంబర్ 16)

తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ పరిధిలోని కరీంనగర్ జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్రియలో భారీ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. నిబంధనలకు తూట్లు పొడుస్తూ జిల్లాలోని కొందరు రైస్ మిల్లర్లు, సివిల్ సప్లైస్ శాఖలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కుమ్మక్కై ప్రభుత్వ లక్ష్యానికి గండి కొడుతున్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పాత ధాన్యాన్ని అక్రమంగా బహిరంగ మార్కెట్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్న మిల్లర్లు, వాటి స్థానంలో ప్రస్తుతం మార్కెట్లో కొత్తగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి సన్న బియ్యం పేరుతో అంటగడుతున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం, మిల్లర్లకు కేటాయించిన పాత ధాన్యాన్ని (కనీసం ఆరు నెలల క్రితం సేకరించిన నిల్వలు) మిల్లింగ్ చేసి తిరిగి సివిల్ సప్లైస్ గోదాములకు అప్పగించాలి. పాత బియ్యంతో వండిన అన్నం నాణ్యంగా ఉండి, తినడానికి అనువుగా ఉంటుంది. కానీ, కరీంనగర్ జిల్లాలోని కొందరు అక్రమార్కులైన మిల్లర్లు పాత ధాన్యానికి మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని పక్కదారి పట్టిస్తున్నారు. ఆ స్థానంలో ఇప్పుడిప్పుడే వస్తున్న కొత్త ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, అప్పటికప్పుడు మిల్లింగ్ చేసి 'స్టేట్ ఫుల్' కింద గోదాములకు తరలిస్తున్నారు.

అధికారుల ఉదాసీనత.. మామూళ్ల మత్తు:

గోదాములకు వచ్చే బియ్యం నాణ్యతను పరిశీలించి, తేమ శాతాన్ని, బియ్యం రకాన్ని ధృవీకరించాల్సిన బాధ్యత సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ టెక్నికల్ అసిస్టెంట్లపై ఉంది. అయితే, వీరు తమ బాధ్యతలను విస్మరించి, మిల్లర్లు ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నాణ్యతా ప్రమాణాలను ఏమాత్రం తనిఖీ చేయకుండానే కొత్త బియ్యానికి అనుమతులు ఇస్తూ గోదాముల్లోకి అనుమతిస్తున్నారు.

– వండితే ముద్దవనున్న అన్నం:


ఆరు నెలల పాత బియ్యం ఇవ్వాల్సిన చోట, అప్పుడే పండిన కొత్త బియ్యాన్ని సేకరించడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఈ బియ్యాన్ని తీసుకునే పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడునన్నారు. ఈ కొత్త బియ్యాన్ని వండితే అన్నం మెత్తగా, ముద్దగా అయిపోయి తినడానికి ఏమాత్రం పనికిరా కుండా పోతోందని ప్రజా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నామని చెబుతుంటే, క్షేత్రస్థాయిలో మిల్లర్లు, సిబ్బంది నిర్వాకం వల్ల ప్రజలకు నాసిరకం బియ్యమే దిక్కవుతోందని

విజిలెన్స్ విచారణకు డిమాండ్:

ఈ వ్యవహారంపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించాలని జిల్లా , ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలోని సివిల్ సప్లైస్ గోదాములలో 'స్టేట్ ఫుల్' కింద సేకరించిన సన్న బియ్యం నిల్వల నుండి తక్షణమే శాంపిల్స్ సేకరించాలి.ఏ తేదీలలో ఏ మిల్లుల నుండి ఎంత బియ్యం వచ్చింది, ఆయా మిల్లులకు 2025-26 ఖరీఫ్‌లో కేటాయించిన పాత ధాన్యం నిల్వలు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయనే దానిపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ లేదా సీఐడీ ద్వారా సమగ్ర విచారణ జరిపించాలనినాణ్యత లేని కొత్త బియ్యాన్ని అనుమతించిన టెక్నికల్ అసిస్టెంట్లను తక్షణమే తగు శాఖ పరమైన చర్యలు చేపడుతు అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనిజిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ గారు ఈ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి, గోదాముల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే అక్రమార్కుల ఆటకట్టించి, ప్రజలకు నాణ్యమైన బియ్యం అందేలా చూడగలమని జిల్లా ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

ప్రభుత్వ ధరల నియంత్రణ పట్టించుకోని బియ్యం వ్యాపారులు.

- బియ్యం వ్యాపారుల ఇష్టారాజ్యం!
- మిల్లర్లు, రైస్ డిపోలు నిర్ణయించిన ధరలకు బదులు అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారా?
- సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?
- ప్రజలకు అందని ప్రభుత్వ ధరల ప్రయోజనం!



(కరీంనగర్--హైదరాబాద్--పెద్దపల్లి, జోర్దార్ ప్రతినిధి:)
తెలంగాణ రాష్ట్రంలో బియ్యం ధరల నియంత్రణపై ప్రభుత్వ ప్రకటనలు ఒకవైపు.. క్షేత్రస్థాయిలో వ్యాపారుల వ్యవహారాలు మరోవైపు అన్నట్లుగా పరిస్థితి మారుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు బియ్యం విక్రయించాల్సి ఉన్నప్పటికీ, కొందరు మిల్లర్లు, రైస్ డిపోలు, ఇతర వ్యాపార సంస్థలు తమ ఇష్టానుసారంగా ధరలు నిర్ణయిస్తూ వినియోగదారులపై అదనపు భారం మోపుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ధరల నియంత్రణ మాటలకేనా?
బియ్యం ధరలను నియంత్రిస్తామని, వినియోగదారులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు ప్రకటనలు చేస్తున్నప్పటికీ, మార్కెట్‌లో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ధరలకు, వ్యాపారులు విక్రయిస్తున్న ధరలకు మధ్య వ్యత్యాసం ఉంటే దానికి బాధ్యత ఎవరిది? ధరల పట్టికలను బహిరంగంగా ప్రదర్శిస్తున్నారా? నిబంధనలను ఉల్లంఘించే వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

33 జిల్లాల్లో ఇదే పరిస్థితా?
తెలంగాణలోని 33 జిల్లాల్లో అన్ని మండలాల పరిధిలో ఉన్న రైస్ డిపోలు, మిల్లులు, ఇతర బియ్యం విక్రయ సంస్థలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందనే డిమాండ్ వినిపిస్తోంది. ముఖ్యంగా కరీంనగర్, హైదరాబాద్, పెద్దపల్లి ప్రాంతాల్లో బియ్యం ధరల విషయంలో వినియోగదారులకు స్పష్టత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఒకే విధమైన పరిస్థితి ఉందని నిర్ధారించడానికి అధికారిక తనిఖీలు, ధరల వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

చీఫ్ రెసిడెంట్ ఆఫీసర్ ప్రకటనపై ప్రశ్నలు
చీఫ్ రెసిడెంట్ ఆఫీసర్ శ్యాంప్రసాద్ లాల్ చేసిన ప్రకటనకు క్షేత్రస్థాయిలో అమలు కనిపిస్తోందా? ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు బియ్యం విక్రయాలు జరుగుతున్నాయా? లేక ప్రకటనలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయా? అనే ప్రశ్నలు వినియోగదారుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఆయన ప్రకటనలో పేర్కొన్న ధరలు, ప్రస్తుతం మార్కెట్‌లో అమలవుతున్న ధరలపై సంబంధిత శాఖ స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ ఏది?
బియ్యం ధరల నియంత్రణ, నిల్వల పరిశీలన, తూకాల్లో పారదర్శకత, నాణ్యత ప్రమాణాల అమలు వంటి అంశాలపై పౌర సరఫరాల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాల్సి ఉంది. కానీ అధిక ధరల విక్రయాలపై ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తనిఖీలు కేవలం రికార్డులకే పరిమితమవుతున్నాయా? క్షేత్రస్థాయిలో ఉల్లంఘనలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ప్రభుత్వానికి ప్రజల డిమాండ్
రాష్ట్రవ్యాప్తంగా బియ్యం విక్రయ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలు, వ్యాపారులు వసూలు చేస్తున్న ధరల మధ్య వ్యత్యాసాన్ని పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ధరల నియంత్రణపై ప్రకటనలు చేయడం మాత్రమే కాకుండా, అవి ఆచరణలో అమలవుతున్నాయో లేదో ప్రభుత్వం పర్యవేక్షించాలని కోరుతున్నారు.ప్రజలకు న్యాయమైన ధరకు బియ్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రకటనలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు మధ్య ఉన్న అంతరాన్ని తొలగించకపోతే సామాన్య వినియోగదారుడికి ధరల భారమే మిగులుతుంది.

విద్యాబుద్ధులు చెప్పాల్సిన చోట వేధింపుల ఆరోపణలు!

- కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేముల శేఖర్‌పై విద్యార్థినులు, మహిళా అధ్యాపకుల పట్ల అనుచిత ప్రవర్తన ఆరోపణలు
- పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ.. ప్రిన్సిపల్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్




ఖమ్మం జోర్దార్ ప్రతినిధి
విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, వారి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలవాల్సిన ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్‌పై వేధింపుల ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఖమ్మం జిల్లా కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేముల శేఖర్ విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని, తన వ్యవహారశైలితో వారిని భయాందోళనలకు గురిచేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కేవలం విద్యార్థినులకే కాకుండా కళాశాలలో పనిచేస్తున్న మహిళా అధ్యాపకుల పట్ల కూడా ప్రిన్సిపల్ అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యాబోధన జరగాల్సిన కళాశాలలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈరోజు కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కళాశాల విద్యార్థులందరూ ఈ ర్యాలీలో పాల్గొని ప్రిన్సిపల్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థినులు, మహిళా అధ్యాపకుల పట్ల ప్రిన్సిపల్ వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయనను తక్షణమే బాధ్యతల నుంచి తప్పించాలని నినాదాలు చేశారు. కళాశాలలో మహిళలకు గౌరవప్రదమైన, భద్రమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని తమ నిరసన ద్వారా స్పష్టం చేశారు.

సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి!
ప్రిన్సిపల్ వేముల శేఖర్‌పై వచ్చిన ఆరోపణలను ఉన్నతాధికారులు తేలికగా తీసుకోవద్దని విద్యార్థులు డిమాండ్ చేశారు. విద్యార్థినులు, మహిళా అధ్యాపకుల నుంచి పూర్తి వివరాలు సేకరించి, ఆరోపణలపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరపాలని కోరారు. విచారణలో వాస్తవాలు వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపల్‌ను తక్షణమే కళాశాల నుంచి తొలగించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

పైళ్లకే పరిమితమైన నర్సింగ్ డైరెక్టరేట్..
అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు!

- 2012లోనే డైరెక్టరేట్ ఏర్పాటుకు కేంద్రం మార్గదర్శకాలు
- మూడు రాష్ట్రాల్లో అధ్యయన పర్యటనలు పూర్తి.. నివేదిక మాత్రం పెండింగ్
- జూలై 31 గడువు దాటినా అధికారుల నుంచి స్పందన కరువు
- ఆగస్టులో మరోసారి ఆదేశించినా ముందుకు సాగని ప్రక్రియ
- ఎన్నికల హామీ అమలుపై నర్సింగ్ వర్గాల్లో అసంతృప్తి



హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:
తెలంగాణలో ప్రత్యేక నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు అంశం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారుతోందా? నర్సింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు అనుగుణంగా అడుగులు పడటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాలు జారీ అయినా, మూడు రాష్ట్రాల్లో అధ్యయన పర్యటనలు పూర్తయినా, వాటికి సంబంధించిన సమగ్ర నివేదిక మాత్రం ఇప్పటికీ ప్రభుత్వానికి చేరకపోవడం చర్చనీయాంశంగా మారింది. నిర్దిష్ట గడువులు ముగిసినా నివేదిక సమర్పించకపోవడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఎన్నికల హామీకి అధికారుల జాప్యం అడ్డంకా?
కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో ప్రత్యేక నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. నర్సింగ్ సిబ్బంది నిర్వహణ, నియామకాలు, విధుల కేటాయింపు, పదోన్నతులు, నర్సింగ్ విద్య పర్యవేక్షణ వంటి అంశాలను ఒకే వ్యవస్థ పరిధిలోకి తీసుకురావాలన్నది ఈ ప్రతిపాదన ప్రధాన ఉద్దేశం. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ హామీ అమలులోకి రాకపోవడం నర్సింగ్ వర్గాల్లో అసంతృప్తికి కారణమవుతోంది.నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2012 డిసెంబర్ 24న మార్గదర్శకాలు జారీ చేసింది. 2017 అక్టోబర్ 9న మరోసారి రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాస్తూ పూర్తిస్థాయి డైరెక్టరేట్ ఏర్పాటు చేసే వరకు కనీసం నర్సింగ్ సెల్ ఏర్పాటు చేయాలని సూచించింది. ఇంత స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ తెలంగాణలో ఈ ప్రక్రియ ముందుకు సాగకపోవడం గమనార్హం.

మూడు రాష్ట్రాల అధ్యయనం.. నివేదిక ఎక్కడ?
ప్రత్యేక నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు సంబంధించి మిజోరం, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించేందుకు ప్రభుత్వం మూడు అధ్యయన బృందాలను నియమించింది. ఆయా రాష్ట్రాల్లో నర్సింగ్ డైరెక్టరేట్ నిర్మాణం, సిబ్బంది వ్యవస్థ, విద్యా ప్రమాణాలు, ఆసుపత్రి సేవలు, పరిపాలనా విధానాలను అధ్యయనం చేసి తెలంగాణకు అనువైన ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించింది.ఈ బృందాలు తమ నివేదికలను జూలై 31లోగా సమర్పించాలని ప్రభుత్వం గడువు విధించింది. అయినప్పటికీ నివేదికలు అందకపోవడంతో వైద్య విద్య సంచాలకుల కార్యాలయం ఆగస్టులో మరోసారి ఆదేశాలు జారీ చేసింది. పర్యటనల్లో సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి, పరిశీలనలు, సూచనలు, ఉత్తమ విధానాలతో కూడిన సమగ్ర నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. డైరెక్టరేట్ ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కూడా సూచించింది.అయితే నవంబర్ నెల వచ్చినా నివేదిక సమర్పణ జరగకపోవడం అధికారుల పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వం విధించిన గడువును పాటించకపోవడం, మరోసారి ఆదేశాలు జారీ చేసినా ఫలితం లేకపోవడం పరిపాలనా వ్యవస్థలో సమన్వయ లోపాన్ని బయటపెడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పర్యటనలకే పరిమితమా.. ఆచరణలోకి వచ్చేదెప్పుడు?
ప్రత్యేక నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు జరిగితే నర్సింగ్ విద్యా ప్రమాణాల పర్యవేక్షణ, సిబ్బంది నియామకాలు, శిక్షణ, పదోన్నతులు, విధుల కేటాయింపు, ఆసుపత్రుల్లో నర్సింగ్ సేవల నిర్వహణ మరింత క్రమబద్ధీకరించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం వివిధ విభాగాల పరిధిలో కొనసాగుతున్న పరిపాలనా వ్యవహారాలకు ప్రత్యేక వ్యవస్థ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని నర్సింగ్ వర్గాలు భావిస్తున్నాయి.ఒకవైపు నర్సింగ్ సేవల ప్రాధాన్యత పెరుగుతుండగా, మరోవైపు ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు మాత్రం అధ్యయనాలు, పర్యటనలు, నివేదికల దశను దాటకపోవడం విచారకరం. 2012లో కేంద్రం సూచనలు, 2017లో మరోసారి మార్గదర్శకాలు, 2026లో అధ్యయన బృందాల పర్యటనలు.. అయినా తుది నిర్ణయం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.ఇప్పటికైనా ప్రభుత్వం ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, నివేదికలు సమర్పించని అధికారుల నుంచి వివరణ కోరడంతో పాటు, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని నర్సింగ్ వర్గాలు కోరుతున్నాయి. ఎన్నికల హామీని అమలు చేయడంలో మరింత జాప్యం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందా? లేక ఈ అంశం కూడా ఫైళ్లకే పరిమితం అవుతుందా? అన్నది వేచి చూడాలి.

అమిత్ షా పర్యటన.. విజయవాడలో
'నో ఫ్లైయింగ్ జోన్' అమలు




విజయవాడ, నవంబర్ 16:
కేంద్ర హోంశాఖామంత్రి అమిత్ షా ఈరోజు విజయవాడలో పర్యటించనున్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో జరగనున్న రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర హోంమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 'నో ఫ్లైయింగ్ జోన్'ను అమలులోకి తీసుకొచ్చారు.? సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ కళా వేదికతో పాటు దాని చుట్టుపక్కల ప్రాంతాలను 'నో ఫ్లైయింగ్ జోన్'గా సీపీ రాజశేఖర్ బాబు ప్రకటించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. వీఐపీల పర్యటన ముగిసే వరకు ఎటువంటి డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ మైక్రో-లైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, పారాగ్లైడర్లు, హాట్ ఎయిర్ బెలూన్లు, ఇతర ఎగిరే వస్తువులను ఎగురవేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. పోలీసు శాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండా నిషేధిత పరిధిలో డ్రోన్లతో పాటు ఇతర ఎగిరే పరికరాలను వినియోగించ వద్దని తెలిపారు. అలా చేస్తే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్ట్ నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా సదరు పరికరాలను స్వాధీనం చేసుకుంటామని సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు.విజయవాడలో నేడు రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. రామోజీరావు జయంతి సందర్భంగా తొమ్మిది మందికి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానుండగా.. గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గౌరవ అతిథులుగా పాల్గొననున్నారు. విజయవాడలోని డా.బి.ఆర్.అంబేద్కర్ కళావేదికలో సాయంత్రం 5.30 గంటలకు కార్యక్రమం మొదలుకానుంది. ఇందుకోసం అమిత్ షా పుణె నుంచి విజయవాడకు రానున్నారు. సాయంత్రం 6 గంటలకు కేంద్ర హోంమంత్రి సభా ప్రాంగణానికి చేరుకోనుండగా.. 6.30 గంటలకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ప్రారంభంకానుంది. రెండు గంటలపాటు అవార్డుల ప్రదానోత్సవం కొనసాగనుంది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
మంగళవారం,
నవంబర్ 17 2026

బీఈడీ కళాశాలల్లో అంతా ప్యాకేజీ వ్యవహారమే!

■ తనిఖీల సమయంలోనే ప్రత్యక్షమవుతున్న ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు..

■ విద్యార్థుల భవిష్యత్తుతో ప్రైవేటు యాజమాన్యాల చెలగాటం!



హైదరాబాద్, జోర్దార్ విద్యా ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు బీఈడీ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు రోజురోజుకూ దిగజారుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధ్యాయులుగా సమాజానికి సేవలం దించాల్సిన భవిష్యత్తు గురువులను తీర్చిదిద్దాల్సిన కళాశాలల్లోనే బోధన సిబ్బంది కొరత, ప్యాకేజీ ప్రిన్సిపాళ్ల వ్యవహారం, నిబంధనల ఉల్లంఘనలు చోటుచేసుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కళాశాల నిర్వహణ కంటే ఆదాయానికే ప్రాధాన్యమిస్తున్న కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్యాకేజీ ప్రిన్సిపాళ్లు.. తనిఖీలప్పుడే దర్శనం!
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో పాలమూరు విశ్వవిద్యాలయం అనుబంధంగా మొత్తం 29 బీఈడీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో ఒకటి ప్రభుత్వ కళాశాల కాగా, మిగిలిన 28 ప్రైవేటు కళాశాలలు కొనసాగుతున్నాయి. ఆయా కళాశాలల్లో 50, 100 సీట్ల చొప్పున ప్రవేశాలకు అనుమతులు ఉన్నాయి. అయితే కొన్ని ప్రైవేటు కళాశాలల్లో రెగ్యులర్ ప్రిన్సిపాళ్లు, పూర్తిస్థాయి అధ్యాపకులు అందుబాటులో ఉండటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఏడాదికి ఒకసారి ప్యాకేజీ మాట్లాడుకుని ప్రిన్సిపాల్‌గా నియమించడం, వారు నిత్యం కళాశాలకు హాజరుకాకుండా ఇతర ప్రాంతాల్లో తమ పనులు చూసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తనిఖీల సమయంలో మాత్రం ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులను హడావుడిగా తీసుకొచ్చి చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

అనుమతుల సమయంలోనే హడావుడి.. ఆ తర్వాత అంతా గాలికే!
కళాశాలలకు గుర్తింపు, అనుబంధ అనుమతులు పొందే సమయంలో అన్ని సబ్జెక్టులకు అధ్యాపకులను నియమించినట్లు చూపిస్తున్నప్పటికీ, అనుమతులు వచ్చిన తర్వాత వారిలో చాలామంది కళాశాలలకు రావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇంటర్న్‌షిప్, నియామక ప్రక్రియ పూర్తయినట్లు పత్రాలు సిద్ధం చేసి, అవసరమైన సమయంలో మాత్రమే సిబ్బందిని చూపిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా కొన్ని కళాశాలల్లో ఒకరిద్దరు అధ్యాపకులతోనే బోధన సాగుతోందని, మరికొన్ని చోట్ల తరగతులు సక్రమంగా నిర్వహించడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

నిబంధనలు ఏం చెబుతున్నాయి?
బీఈడీ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా అధ్యాపకుల నియామకానికి నిర్దిష్ట ప్రమాణాలు ఉన్నాయి. వంద సీట్ల ప్రవేశ సామర్థ్యం ఉన్న కళాశాలలో ఒక ప్రిన్సిపాల్‌తో పాటు 15 మంది అధ్యాపకులు ఉండాలి. అదే 50 సీట్ల సామర్థ్యం ఉన్న కళాశాలలో ప్రిన్సిపాల్‌తో పాటు ఏడుగురు అధ్యాపకులు తప్పనిసరిగా ఉండాలి. అయితే ఈ నిబంధనలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతున్నాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. నిబంధనలకు అనుగుణంగా సిబ్బందిని నియమించకుండా, కేవలం పత్రాలకే పరిమితం చేస్తున్నారనే ఆరోపణలు విద్యా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

తనిఖీల తీరుపైనా అనుమానాలు!
ఉస్మానియా, పాలమూరు విశ్వవిద్యాలయాల పరిధిలోని కళాశాలలకు గుర్తింపు, అనుబంధ అనుమతుల ప్రక్రియలో తనిఖీలు కీలకంగా ఉంటాయి. అయితే తనిఖీలకు ముందుగానే తేదీలు ప్రకటించడం వల్ల కొన్ని కళాశాలలు అప్పటికప్పుడు ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులను సమకూర్చి అన్నీ సక్రమంగా ఉన్నట్లు చూపిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తేనే అసలు పరిస్థితి బయటపడుతుందని విద్యార్థులు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి ఏం చేస్తున్నాయి?
బీఈడీ కళాశాలల నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి, సంబంధిత విశ్వవిద్యాలయాలు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కేవలం అనుమతులు మంజూరు చేయడం, పత్రాలను పరిశీలించడంతో సరిపెట్టకుండా కళాశాలల్లో వాస్తవంగా తరగతులు జరుగుతున్నాయా? అర్హత కలిగిన ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారా? విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతోందా? అనే అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

వీసీ హెచ్చరికలు.. అమలు ఎప్పుడో?
నిబంధనలు పాటించని కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని, తాను స్వయంగా కళాశాలలను తనిఖీ చేస్తానని, ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి జీఎన్ శ్రీనివాస్ వెల్లడించారు. ఇప్పటికే కొన్ని అంశాలు తన దృష్టికి వచ్చాయని, వాటిపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.అయితే ఈ హెచ్చరికలు క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు తీసుకొస్తాయన్నది వేచి చూడాల్సిందే. ప్యాకేజీ ప్రిన్సిపాళ్ల వ్యవహారం, నామమాత్రపు అధ్యాపకుల నియామకాలు, తనిఖీల్లో అక్రమాలకు తావులేకుండా రాష్ట్రవ్యాప్తంగా బీఈడీ కళాశాలలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. భవిష్యత్తు ఉపాధ్యాయులను తయారుచేసే విద్యాసంస్థల్లోనే విద్యా ప్రమాణాలు గాలికొదిలేస్తే రేపటి విద్యావ్యవస్థ పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తోంది.

బండపల్లి పాఠశాలలో సీనియార్టీ చిచ్చు.. ఉపాధ్యాయుల మధ్య ఆధిపత్య పోరు!

■ ఇంచార్జి బాధ్యతల కేటాయింపుపై ఏడాదిగా వివాదం..

■ గురువుల గొడవలతో అయోమయంలో విద్యార్థులు..

■ ఈఎల్‌సీలు, పాఠశాల నిర్వహణ బిల్లుల చుట్టూ వివాదం?



చందుర్తి జోర్దార్ ప్రతినిధి
భావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే పరస్పర ఆరోపణలు, ప్రత్యారోపణలతో వివాదాలకు దిగడం చర్చనీయాంశంగా మారింది. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం బండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీనియార్టీ, ఇంచార్జి బాధ్యతల కేటాయింపుపై ఉపాధ్యాయుల మధ్య ఏడాదిగా వివాదం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామచంద్రం తనను మొదటి సీనియర్ ఉపాధ్యాయుడిగా పేర్కొంటూ, తనకు కాకుండా రెండో సీనియర్ ఉపాధ్యాయుడు భూపతికి ఇంచార్జి బాధ్యతలు అప్పగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొన్ని నెలలపాటు తనకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారని, ఆ సమయంలో వివిధ బిల్లులు, పాఠశాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రధానోపాధ్యాయుడు ఆనందరెడ్డిని ప్రశ్నించినప్పటి నుంచి తనపై కక్ష సాధింపు చర్యలు ప్రారంభమయ్యాయని ఆరోపించారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తనను బాధ్యతల నుంచి తప్పించారని వాపోయారు.గుండె సంబంధిత శస్త్రచికిత్స జరిగినప్పటికీ ఆరోగ్య సమస్యలను అధిగమించి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా విధులకు హాజరవుతున్నానని రామచంద్రం తెలిపారు. చిన్నచిన్న విషయాలను పెద్దవిగా చూపుతూ మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల ఒకటో తేదీన ఉదయం పాఠశాలకు కొంత ఆలస్యంగా వచ్చినందుకు ఆగ్రహంతో మధ్యాహ్నం కూడా గైర్హాజరుగా నమోదు చేశారని పేర్కొన్నారు. 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి 24 రోజుల సంపాదిత సెలవుల (ఈఎల్‌సీ) విషయంలోనూ మొదటి సీనియర్ అయిన తన పేరును ప్రతిపాదించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ సమాచార విషయాలపై ఫోన్ చేసినప్పటికీ ప్రధానోపాధ్యాయుడు తన నంబర్‌ను బ్లాక్ చేశారని ఆరోపించారు.

ఈఎల్‌సీల కోసమే వివాదమా?
పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి తర్వాత సీనియర్ ఉపాధ్యాయుడికి ఇంచార్జి బాధ్యతలు అప్పగించే అంశం కీలకంగా మారింది. ఇంచార్జి బాధ్యతలు నిర్వహించిన ఉపాధ్యాయులకు అదనంగా 24 రోజుల సంపాదిత సెలవుల ప్రయోజనం కల్పించే అంశం కూడా ఈ వివాదానికి కారణమైందా అన్న చర్చ సాగుతోంది. మరోవైపు పాఠశాల నిర్వహణ బిల్లుల విషయంలోనూ ఉపాధ్యాయుల మధ్య విభేదాలు తలెత్తినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రధానోపాధ్యాయుడి వివరణ మరోలా!
ఈ ఆరోపణలపై ప్రధానోపాధ్యాయుడు ఆనందరెడ్డి స్పందిస్తూ.. గతంలో రామచంద్రంకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించానని, అయితే విధులు సక్రమంగా నిర్వర్తించలేదని తెలిపారు. తనకు తానే సీఎల్‌లు నమోదు చేసుకోవడం, సబ్‌స్టిట్యూషన్ తరగతులకు హాజరుకాకపోవడం, అనుమతి లేకుండా పాఠశాల నుంచి వెళ్లిపోవడం, మూవ్‌మెంట్, హాజరు రిజిస్టర్లలో స్వయంగా నమోదు చేసుకోవడం వంటి అంశాలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. పలుమార్లు మెమోలు జారీ చేసినప్పటికీ సమాధానం ఇవ్వలేదని, అసభ్య పదజాలంతో వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై గతంలోనే జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

అధికారుల విచారణతోనే అసలు విషయం వెలుగులోకి!
ఒకవైపు సీనియార్టీకి ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ ఉపాధ్యాయుడి ఆరోపణలు, మరోవైపు విధుల నిర్వహణలో లోపాలున్నాయంటూ ప్రధానోపాధ్యాయుడి వాదనతో బండపల్లి పాఠశాలలో వివాదం ముదురుతోంది. ఇరువర్గాల ఆరోపణల్లో వాస్తవాలేమిటో తేల్చేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఉపాధ్యాయుల మధ్య నెలకొన్న విభేదాలకు ముగింపు పలికి విద్యార్థులకు ప్రశాంతమైన విద్యా వాతావరణం కల్పించాలని ఆశిస్తున్నారు.

సంపాదకీయం

విమర్శించే జర్నలిస్టులపై కక్ష సాధింపులా?

- ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు..

విమర్శలను సహనంతో స్వీకరించాలి.. పత్రికా స్వేచ్ఛను కాపాడాలి



ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు, అమలు చేసే విధానాలు, ప్రజలపై చూపే ప్రభావాలను విశ్లేషించి లోటుపాట్లను ఎత్తిచూపడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత. అధికారంలో ఉన్నవారు చేస్తున్న పనులను ప్రశంసించడమే కాకుండా, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న నిర్ణయాలను ప్రశ్నించడం కూడా జర్నలిజంలో అంతర్భాగం. ప్రజల గొంతుకగా నిలవాల్సిన మీడియా వ్యవస్థ స్వతంత్రంగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది. అలాంటి జర్నలిస్టులపై ఆంక్షలు విధించడం, వారి విమర్శలను సహించలేకపోవడం, ప్రశ్నించే స్వరాలను అణచివేసే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.ప్రభుత్వ విధానాలను విమర్శించే జర్నలిస్టులను శత్రువులుగా చూడటం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వాలు ప్రజల ఓట్లతో అధికారంలోకి వస్తాయి. ప్రజల కోసం పనిచేయాల్సిన బాధ్యత వాటిపై ఉంటుంది. ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. పాలకుల నిర్ణయాల్లో తప్పులు ఉన్నప్పుడు వాటిని ఎత్తిచూపడం, ప్రజలకు కలిగే నష్టాలను వివరించడం, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించడం జర్నలిస్టుల వృత్తిపరమైన ధర్మం. విమర్శలు వచ్చినప్పుడు వాటికి సమాధానం చెప్పడం మానేసి విమర్శకులపైనే ఆగ్రహం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యానికి మేలు చేయదు.**విమర్శలను సహించే ప్రజాస్వామ్యమే బలమైనది**ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షానికి, పౌర సమాజానికి, మీడియాకు సమాన ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం సహజం. ఆ అభిప్రాయాలను వినడం, వాటిలోని వాస్తవాలను పరిశీలించడం, అవసరమైతే నిర్ణయాలను సవరించుకోవడం పాలకుల బాధ్యత. విమర్శించే వారిని రాజకీయ ప్రత్యర్థులుగా ముద్రవేయడం, వారి ఉద్దేశాలను తప్పుగా చిత్రీకరించడం వల్ల సమస్యలు పరిష్కారం కావు. పైగా ప్రజల్లో ప్రభుత్వంపై అనుమానాలు పెరుగుతాయి.ప్రభుత్వ విధానాలను విమర్శించడం అంటే దేశాన్ని విమర్శించడం కాదు. పాలకుల నిర్ణయాలను ప్రశ్నించడం అంటే దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం కాదు. ప్రభుత్వం, దేశం రెండూ వేర్వేరు అంశాలని గుర్తించాలి. దేశం పట్ల ప్రేమ, రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్నవారే ప్రభుత్వ విధానాల్లోని లోపాలను ఎత్తిచూపవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేకపోతే పాలకుల నిర్ణయాలను పరిశీలించే అవకాశం ఉండదు. అందువల్ల విమర్శలను దేశ వ్యతిరేక చర్యలుగా చిత్రీకరించే ధోరణి ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరం.**భారత్ సమ్మిట్ చుట్టూ వీసాల వివాదం**హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్-2026 సందర్భంగా విదేశీ ప్రతినిధుల వీసాల వ్యవహారం వివాదానికి దారితీసింది. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నుంచి మేధావులు, పరిశోధకులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు హాజరుకావాల్సి ఉంది. అయితే ఆహ్వానాలు అందుకున్న కొందరు విదేశీ ప్రతినిధులకు వీసాలు నిరాకరించడం, మరికొందరికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి.శశిథరూర్ వెల్లడించిన వివరాల ప్రకారం 315 మంది వక్తల్లో 115 మంది భారత్‌కు రాలేకపోయారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రతినిధులు సదస్సుకు దూరమవడం సాధారణ పరిణామంగా తీసుకోవడానికి వీలులేదు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పుడు ప్రతినిధుల రాకపోకలకు సంబంధించిన అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ముందస్తు సమన్వయం అవసరం. వీసాల మంజూరు, నిరాకరణ, రద్దు వంటి అంశాల్లో స్పష్టత ఉండాలి. విదేశీ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన తర్వాత చివరి నిమిషంలో అనుమతులు నిరాకరించబడితే నిర్వాహకులకు ఇబ్బందులు కలగడమే కాకుండా దేశ ప్రతిష్ఠపైనా ప్రభావం పడుతుంది.విదేశీయులకు వీసాలు మంజూరు చేయడం, నిరాకరించడం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. దేశ భద్రత, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. అయితే ఆ నిర్ణయాలు పారదర్శకంగా, సరైన కారణాలతో ఉండాలి. ఇప్పటికే అనుమతులు పొందిన వ్యక్తుల వీసాలను రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే అందుకు తగిన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. భద్రతాపరమైన అంశాలను బహిర్గతం చేయాల్సిన అవసరం లేకపోయినా, నిర్ణయాల వెనుక ఉన్న సాధారణ కారణాలను వెల్లడించడం ప్రజాస్వామ్య జవాబుదారీతనంలో భాగం.**ప్రశ్నించినందుకే జర్నలిస్టులపై ఆంక్షలా?**ఈ వివాదంలో నార్వేకు చెందిన జర్నలిస్టు హెలె లింగ్ స్వెండ్సన్ పేరు ప్రస్తావనకు వచ్చింది. 2026 మేలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారా అని ఆమె ప్రశ్నించిన అంశం కూడా చర్చలోకి వచ్చింది. ఒక జర్నలిస్టు దేశ ప్రధానమంత్రిని ప్రశ్నించడం తప్పెలా అవుతుంది? ప్రజాస్వామ్య దేశంలో అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తులను కూడా మీడియా ప్రశ్నించగలగాలి. పాలకులు తమ నిర్ణయాలు, విధానాలు, ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానాలు చెప్పాలి. ఇదే ప్రజాస్వామ్యానికి అసలైన స్ఫూర్తి.జర్నలిస్టులు అడిగే ప్రతి ప్రశ్నకు పాలకులు అంగీకరించాల్సిన అవసరం లేదు. ప్రశ్నల్లో తప్పులు ఉంటే వాటిని సరిదిద్దవచ్చు. ఆరోపణల్లో వాస్తవాలు లేకపోతే ఆధారాలతో ఖండించవచ్చు. కానీ ప్రశ్నించిన వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేయడం, వారి స్వేచ్ఛను పరిమితం చేసే చర్యలకు పాల్పడటం సరైన విధానం కాదు. ప్రభుత్వ విధానాలను విమర్శించినందుకు జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనే అభిప్రాయం ఏర్పడితే అది అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రజాస్వామ్య ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది.పత్రికా స్వేచ్ఛ అనేది జర్నలిస్టులకు మాత్రమే సంబంధించిన హక్కు కాదు. ప్రజలకు సమాచారం తెలుసుకునే హక్కుతో అది ముడిపడి ఉంటుంది. ఒక వార్తను ప్రచురించే ముందు వాస్తవాలను పరిశీలించడం, అధికారుల నుంచి వివరణ తీసుకోవడం, బాధితుల వాదనలను ప్రజల ముందుంచడం మీడియా బాధ్యత. ప్రభుత్వాల తప్పిదాలను బయటపెట్టినప్పుడు ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం పెరుగుతుంది. అందువల్ల స్వతంత్ర మీడియా ప్రజాస్వామ్యానికి ఒక బలమైన రక్షణ కవచంగా పనిచేస్తుంది. **రాజకీయ విమర్శలకు ప్రతిగా ఆంక్షలు పరిష్కారం కావు**ప్రస్తుతం దేశంలో రాజకీయ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. అధికార పక్షాలు, ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సాధారణమయ్యాయి.

ఇంటింటికీ వెళ్లి నేరాలపై అవగాహన కల్పించిన

హసన్‌పర్తి పోలీసులు



హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:ప్రజల శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా హసన్‌పర్తి పోలీసుల ఆధ్వర్యంలో ఆదర్శ్ నగర్ కాలనీలో సోమవారం డోర్ టు డోర్ కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.హసన్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ నేతృత్వంలో పోలీసు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కాలనీవాసులకు నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు,డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితులకు ఓటీపీ, వ్యక్తిగత వివరాలు వెల్లడించవద్దని హెచ్చరించారు.ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,యువత గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో 112 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని వివరించారు.

ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి పోలీస్ సిబ్బంది, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

వరి సాగుకు దూరంగా ఉండాలి
ఆరుతడి పంటలకే ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గే అవకాశం
- సబ్సిడీపై విత్తనాలు, స్ప్రింక్లర్లు,బిందు సేద్య పరికరాల పంపిణీకి ప్రభుత్వం చర్యలు

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా భూగర్భ జలమట్టాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ఈ యాసంగి సీజన్‌లో వరి సాగుకు దూరంగా ఉండి, ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలని హనుమకొండ మండల వ్యవసాయ విస్తరణ అధికారి పంజాల రాజు గౌడ్ రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు మండలంలోని రైతులు వరి పంట సాగు చేయవద్దని ఆయన కోరారు.



భూగర్భ జలాలు తగ్గడంతో పాటు వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్‌లోనూ కోతలు విధించే అవకాశం ఉందని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో వరి పంట సాగు చేసి నీటి కొరత కారణంగా పంట మధ్యలో ఎండిపోతే ఎకరాకు కనీసం రూ.35 వేల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.అందువల్ల రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వరి విత్తనాలు విత్తకుండా ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు.వరి విత్తనాలను విక్రయించవద్దని విత్తన డీలర్లకు కూడా ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

సబ్సిడీపై విత్తనాలు, పరికరాలు

ఆరుతడి పంటలు సాగు చేయాలనుకునే రైతులు తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేయనుంది.అదేవిధంగా ఆరుతడి పంటలు సాగు చేసే రైతులకు స్ప్రింక్లర్లు, బిందు సేద్య పరికరాలను సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

25 ఎకరాలకు సోలార్ ఫెన్సింగ్ సౌకర్యం

రైతులు సమిష్టిగా ఒకేచోట కనీసం 25 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తూ చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలను కుంటే ప్రభుత్వం సబ్సిడీపై సోలార్ ఫెన్సింగ్ సౌకర్యాన్ని కల్పించనుందని తెలిపారు.

కూరగాయల సాగు చేసే రైతులకు కూడా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై స్ప్రింక్లర్లు, బిందు సేద్య పరికరాలుఅందించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొని నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ విస్తరణ అధికారి పంజాల రాజు గౌడ్ విజ్ఞప్తి చేశారు.

ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారీలో
అక్రమాల ఆరోపణలు!



- చిట్యాల, టేకుమట్ల మండలాల్లో అనర్హులకు వందల సంఖ్యలో సర్టిఫికెట్లు జారీ చేశారని ఫిర్యాదు
- అర్హులైన పేద విద్యార్థులకు విద్య, ఉద్యోగ అవకాశాలు దూరమవుతున్నాయని ఆవేదన
- కలెక్టర్ విచారణ జరిపి అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

భూపాలపల్లి జోర్దార్ ప్రతినిధి:ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు) సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం భిక్షపతి గౌడ్ ఆరోపించారు. అర్హత లేని ఆర్థికంగా బలమైన కుటుంబాలకు చెందిన వారికి సైతం పేద ఓసీ కోటాలో సర్టిఫికెట్లు మంజూరు చేయడం వల్ల నిజమైన నిరుపేద విద్యార్థులు విద్య, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని పలు గ్రామాల్లో వందల ఎకరాల భూములు, పట్టణాల్లో పెద్ద నివాసాలు, విలువైన స్థిరాస్తులు కలిగిన కుటుంబాలకు చెందిన వారికి సైతం ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు ఆరోపించారు. అధికారులను తప్పుదోవ పట్టించి అర్హత లేని వారు ధ్రువ పత్రాలు పొందినట్లు పేర్కొన్నారు. దీనివల్ల నిజమైన పేద అగ్రవర్ణ విద్యార్థులతో పాటు బీసీ విద్యార్థుల అవకాశాలపైనా ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

అనర్హులకు సర్టిఫికెట్లు మంజూరు చేసిన వ్యవహారంపై జిల్లా స్థాయిలో ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు ధ్రువపత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలు పొందినట్లు తేలిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం ఉద్యోగాల విషయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగేలా సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- అమ్మవార్లకు ప్రత్యేక పూజలు
- అభివృద్ధికి రూ.2.50 లక్షల విరాళం

వీణవంక,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలం రెడ్డిపల్లి, ఆమ్లెట్ గ్రామాలైన అచ్చంపల్లి, కొత్తపల్లిలో నిర్వహించిన శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్ల బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారంగా మొత్తం రూ.2.50 లక్షల విరాళాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ అమ్మవార్ల ఆశీస్సులు ఉండాలని, గ్రామాలు సుఖసంతోషాలతో,సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక ప్రజావాణి





- పాఠశాలల వద్ద ట్రాఫిక్ సమస్యలు
- విద్యార్థుల భద్రతపై అధికారులకు వినతులు

హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా హసన్‌పర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతివారం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలల ముందు ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటోందని, దీనివల్ల రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పాఠశాలల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి మంచి వేదికగా ఉపయోగపడుతుందని,ఇంట్లో,పాఠశాలలో లేదా సమాజంలో ఎక్కడైనా సమస్యలు ఎదురైనా, ఎవరైనా వేధింపులకు గురిచేసినా భయపడకుండా ప్రజావాణి ద్వారా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని, తద్వారా తగిన రక్షణ పొందవచ్చని వివరించారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను విద్యార్థులకు పరిచయం చేస్తూ,ఆయా శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై మండల విద్యాశాఖ అధికారి అవగాహన కల్పించారు.పిల్లలు తమ సమస్యలను ధైర్యంగా అధికారులకు తెలియజేయడంతో పాటు, తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాణి,హసన్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్, ఉపాధ్యాయులు నితిన్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేలు,ఎంపీల
పెన్షన్లు రద్దు చేయాలి

- ప్రజాధనం వృథా కాకుండా పేదలు, వృద్ధులకు పెన్షన్లు పెంచాలి

చింతూరు,ఏపీ స్టేట్ జోర్దార్ ప్రతినిధి:మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను రద్దు చేయాలని, ప్రజాధనాన్ని పేదల సంక్షేమానికి వినియోగించాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రజాప్రతినిధులుగా ఐదేళ్లు పదవుల్లో ఉన్నవారికి జీవితాంతం పెన్షన్లు ఇవ్వడం అవసరమా అని ప్రశ్నిస్తున్నారు.మాజీ ప్రజాప్రతినిధుల్లో చాలామంది ఆర్థికంగా సంపన్నులుగా ఉన్నారని, వారికి భారీ మొత్తంలో పెన్షన్లు అందించడం ప్రజాధనంపై అదనపు భారమని పేర్కొంటున్నారు. గతంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయని వారికీ ప్రభుత్వ పెన్షన్లు ఇవ్వడం సమంజసం కాదని విమర్శిస్తున్నారు.ఆ నిధులను వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న పేదలకు అందించాలని సూచిస్తున్నారు.మాజీ ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలకు నెలకు రూ.4 వేల చొప్పున మాత్రమే పెన్షన్ ఇవ్వాలని, మిగిలిన నిధులను పేదల సంక్షేమానికి వినియో గించాలని డిమాండ్ చేస్తున్నారు.



ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి కోనేరును పునరుద్ధరించాలి

- నిధులు మంజూరు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలి
- మున్సిపల్ కమిషనర్ కు వినతి

హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన పురాతన కోనేరును (మెట్లబావి) పూర్తిస్థాయిలో పునరుద్ధరించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.కోనేరు అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి, భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మండల విజ్ఞప్తి చేశారు.

గతంలో కోనేరు దుస్థితిపై చేసిన విజ్ఞప్తికి స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపించారని తెలిపారు. అధికారులు కోనేరును సందర్శించి అక్కడ పేరుకుపోయిన చెట్లు, పొదలను తొలగించి ప్రాథమికంగా శుభ్రపరిచే చర్యలు చేపట్టడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే కేవలం చెట్లు, పొదలు తొలగించడంతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదని, కోనేరులో పేరుకుపోయిన పూడికను తొలగించి శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కోనేరు పునరుద్ధరణ పనుల కోసం సంబంధిత శాఖ ఇంజనీర్లతో సమగ్ర అంచనాలు (ఎస్టిమేట్లు) రూపొందించి, అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు.ప్రతి సంవత్సరం ఐదు రోజుల పాటు మహా జాతర ఘనంగా జరుగుతుందని, ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలివస్తారని వివరించారు. అయితే పురాతన కోనేరు నిర్లక్ష్యానికి గురికావడంతో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించేందుకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.



దేవస్థాన ప్రాధాన్యతను, భక్తుల విశ్వాసాలను దృష్టిలో ఉంచుకుని కోనేరు అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత శాఖల సమన్వయంతో నిధులు మంజూరు చేసి పునరుద్ధరణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. కోనేరు అందుబాటులోకి వస్తే జాతరకు వచ్చే భక్తులకు ఎంతో ప్రయోజనం కలగడమే కాకుండా ఆలయ పవిత్రత, ప్రాచీన వైభవం మరింత ఇనుమడిస్తాయని వినతిలో పేర్కొన్నారు.

కమిషనర్ ను కలిసిన వారిలో జన్ను కిషన్, ఇమ్మడి కరుణాకర్, జన్ను యువరాజు తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులకు పెన్షన్
సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

కరీంనగర్,జోర్దార్ ప్రతినిధి:రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రత్యేక జర్నలిస్టుల పెన్షన్, సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని సీనియర్ జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరారు. తెలుగు ప్రభ చేపట్టిన జర్నలిస్టుల కోసం జర్నలిస్టులు ఉద్యమంలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తనాజీ వాకాడేకు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల పెన్షన్, సంక్షేమ నిధి ఏర్పాటుకు అర్హత కలిగిన పత్రికలు, మీడియా సంస్థలకు వచ్చే ప్రకటనల ఆదాయంలో 10 శాతం నిధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 3 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను అందించాలని కోరారు. ఈ నిధి నిర్వహణ కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను ఏర్పాటు చేసి పారదర్శకమైన లెక్కలు, ఆడిట్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ వర్తించే విధంగా సమగ్ర పెన్షన్ పథకాన్ని రూపొందించాలని, సీనియర్ జర్నలిస్టులు, అనుభవజ్ఞులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి అర్హత ప్రమాణాలు, పెన్షన్ మొత్తం, అమలు విధివిధానాలను నిర్ణయించాలని కోరారు.



చిన్న, మధ్యతరహా, పెద్ద పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల మధ్య ఎలాంటి వివక్ష లేకుండా, వారు ఏ సంఘానికి చెందినవారైనా సమాన అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి, సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లి అమలుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పీఎస్ రవీంద్ర, జాగిరి సాగర్, కె. బాపురావు, యూసఫ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- నవంబర్ 22న జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో
- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:హనుమకొండ జిల్లాలో నవంబర్ 22, 2026న నిర్వహించనున్న సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే (పల్స్ పోలియో) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు.ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని,గ్రామీణ ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఒక రోజు ముందుగానే దండోరా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.వ్యాక్సిన్ నాణ్యత దెబ్బతినకుండా కోల్డ్‌చైన్ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.

అంగన్‌వాడీ టీచర్లు విధిగా కార్యక్రమంలో పాల్గొనేలా మహిళా,శిశు సంక్షేమ శాఖ చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది సేవలను వినియో గించుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలో ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడమే లక్ష్యమన్నారు. నవంబర్ 22న జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల్లో చిన్నారులకు చుక్కలు వేస్తామని తెలిపారు.నవంబర్ 23,24 తేదీల్లో పోలియో కేంద్రాలకు రాని చిన్నారులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించి, మిగిలిపోయిన వారికి పోలియో చుక్కలు వేస్తామని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రామకాంత్,జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్,జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, వైద్యాధికారులు డాక్టర్ శ్రీకృష్ణారావు,డాక్టర్ రజిత, డాక్టర్ మురళి, డాక్టర్ జ్ఞానేశ్వర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్,మాస్ మీడియా అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలి


- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- ఈ నెల 29న కరీంనగర్‌లో కేటీఆర్ ఆధ్వర్యంలో బహిరంగ సభ
- పార్టీ శ్రేణులకు పిలుపు



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఈ నెల 29న కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

సోమవారం హుజూరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ సభకు జనసమీకరణ, మండలాలు, గ్రామాల వారీగా నాయకులు, కార్యకర్తలకు బాధ్యతల కేటాయింపు, రవాణా ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సాగునీటి సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. లానినో ప్రభావం పేరుతో రైతుల సమస్యలను పక్కదారి పట్టించలేరని, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగునీటినిఫ ఎత్తిపోసి రైతులకు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యతని, తక్షణమే నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ దిలీప్, వైస్ చైర్మన్ జావీద్, పీఏసీఎస్ చైర్మన్ సంపత్ రావు, మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు...విజ్ఞాన భాండాగారాలు



గ్రంథాలయాలు..విజ్ఞాన కేంద్రాలు విజ్ఞానాన్ని పంచే భండాగారాలు.గ్రంథాలయాలు.. ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దే సరస్వతీ నిలాయాలు. ఇక్కడ విజ్ఞానాన్ని పెంపొందింపజేసుకుని ఉన్నత శిఖరాలకు చేరిన వారెందరో ఉన్నారు.

జ్ఞానాన్ని పంచే భండాగారాలు గ్రంథాలయాలు.. ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దే సరస్వతీ నిలాయాలు. ఇక్కడ విజ్ఞానాన్ని పెంపొందింపజేసుకుని ఉన్నత శిఖరాలకు చేరిన వారెందరో ఉన్నారు. కంప్యూటర్ యుగంలో కూడా పుస్తక పఠనంపై యువత మొగ్గు చూపుతున్నారు. ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తరువాత ఏ విషయమైన నెట్‌లో సెర్చ్ చేస్తే సులువుగా దొరుకుతున్నది. కానీ పుస్తక పఠనంలో ఉన్న తృప్తి కంప్యూటర్ సెర్చింగ్‌లో లేదంటున్నారు .సాంకేతిక ఎంత పెరిగినా.. ఎన్ని కంప్యూటర్లు వచ్చి నా గ్రంథాలయ ప్రత్యేకత కాదనలేదనిదని అంటున్నారు.

చిరిగిన చొక్కా అయినా వేసుకో.. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం.. పుస్త కం జీవితాన్ని మారుస్తున్నది. ఈ మాటలు మన పెద్దలు చెప్పిన మూటలు. పుస్తక పఠనానికి ఉన్నంత ప్రాధాన్యత మరేదేనికి లేదంటారు. అలాంటి పుస్తక పఠనానికి మార్గం సుగమం చేసేవి గ్రంథాలయాలు. వీటిని విజ్ఞాన కేంద్రాలుగా కూడా పిలుస్తుంటారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుం చి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు జాతీయ గ్రంథాల య వారోత్సవాలు నిర్వహిస్తుంటారు. పలువురు మహానీయుల కృషి ఫలితంగా ప్రతి ఏటా నవంబర్ 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాల ను నిర్వహిస్తున్నారు.1907లో అయ్యంకి వెంకట్రామయ్య అనే వ్యక్తి రాష్ట్ర గ్రంథాలయాన్ని స్థాపించడం జరిగింది. ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అనతి కాలంలోనే గ్రంథాలయాలు వెలిశాయి. పెద్ద పెద్ద నగరాలకు, పట్టణాలకే కాకుండా పల్లెలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అన్ని రకాల పుస్తకాలు అందించాలనే లక్ష్యంతోనే 1919లో అఖిల భారత ప్రజా గ్రంథాలయ అసోసియేషన్‌ను స్థాపించడం జరిగింది. కాలక్రమేణా ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్‌గా మారింది. 1968 నవంబర్ 14నుంచి ప్రతిఏటా గ్రంథాలయ వారోత్సాలను నిర్వహిస్తోంది.

14వ తేదీ వారోత్సవాలు ప్రారంభం. దేశభక్తి గేయాల పోటీ విద్యార్థులకు) 15వ తేదీ 'పుస్తక ప్రదర్శన'16వ తేదీ 'వ్యాసరచన' 8,9,10 విద్యార్థులకు.

17వ తేదీ కాంపీటిషన్ వివిధ అంశాల మీద 8,9,10 కాలేజ్ విద్యార్థులకు,18వ తేదీ ఉపన్యాస పోటీలు,19వ తేదీ 'రంగోళి పోటీలు' విద్యార్థినులకు చిత్రలేఖనం పోటీలు

20వ తేదీ ముగింపు వేడుకలు, బహుమతులు ప్రధానోత్సవం

ఉంటాయి ఈ గ్రంధాలయ పోటీలకు స్థానిక ఎంఎల్ ఏ లు గ్రంధాలయ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు పాలు పంచుకుంటారు గెలుపొందిన వారికి బహుమతులు అందచేస్తారు

నవంబర్ 14 నుండి 20 వరకు గ్రంధాలయ వారం సందర్భంగా

కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

క్లబ్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి



- కెప్టెన్ లక్ష్మీకాంతరావు
- హుజూరాబాద్ క్లబ్ నూతన కార్యవర్గానికి అభినందనలు
- బాధ్యతల నిర్వహణపై దిశానిర్దేశం

హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ క్లబ్ అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులంతా సమష్టిగా కృషి చేయాలని క్లబ్ గౌరవాధ్యక్షుడు, మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు సూచించారు. సోమవారం హనుమకొండలోని ఆయన నివాసంలో హుజూరాబాద్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కెప్టెన్‌ను ఘనంగా సన్మానించగా, ఆయన నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

క్లబ్ నూతన కార్యదర్శి కట్కూరి మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు పుల్లూరి ప్రభాకర్ రావు, సంయుక్త కార్యదర్శి శివనాథుని వేణుగోపాల్, కోశాధికారి గర్రె పల్లి శ్రీనివాస్ తదితరులు క్లబ్ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.ఈ సందర్భంగా కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ హుజూరాబాద్ క్లబ్‌కు ఎంతో చరిత్ర,ప్రత్యేకత ఉన్నాయని,దాని ప్రతిష్ఠను కాపాడుతూ మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నూతన కార్యవర్గంపై ఉందన్నారు. గతంలో క్లబ్ స్థలాన్ని కాపాడటంతోపాటు నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాలు, వ్యక్తిగత అభిప్రాయాలకు తావులేకుండా సభ్యులందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత పాటిస్తూ, సభ్యులు, వారి కుటుంబాలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్లబ్ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం క్లబ్ నూతన భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఇంజనీర్ సత్యనారాయణ రావును కూడా ఘనంగా సన్మానించారు. క్లబ్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్, వర్ధినేని రవీందర్ రావు, ఐరెడ్డి భాస్కర్ రెడ్డి, గడ్డం ధర్మా రెడ్డి, కేసిరెడ్డి నరసింహారెడ్డి, గోలి సురేష్, అక్కిన పల్లి అనిల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంద రమేష్, మాగంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సప్తగిరి కాలనీ రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నిక




కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి:కరీంనగర్ పట్టణంలోని శ్రీనగర్ సప్తగిరి కాలనీకి చెందిన రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు తుమ్మల రమేష్ రెడ్డి, కరివేద కేశవరెడ్డి, పోరెడ్డి శ్రీహరి రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులుగా అలుగువెల్లి దశరథ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుజ్జుల రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడు సంవత్సరాల పదవీ కాలానికి జరిగిన కార్యవర్గం ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా కోట భాస్కర్ రెడ్డి, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, కాసం శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా గడ్డం జగత్ పాల్ రెడ్డి, తుమ్మల ఈశ్వర్ రెడ్డి, ముస్కుల రామకృష్ణారెడ్డి, కోశాధికారిగా కట్కూరి వెంకటరమణారెడ్డి, ప్రచార కార్యదర్శిగా ముత్యాల గంగారెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మోరపల్లి శ్రీనివాసరెడ్డి, కాంతాల ఇంద్రసేనారెడ్డి , గుడిపాటి శ్రీనివాసరెడ్డి, తిప్పిరెడ్డి రాజిరెడ్డి, మొగుసాల వెంకటేశ్వర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. కాలనీ లోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికైన నూతన కార్యవర్గం భవిష్యత్ కాలంలో సంఘ భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని, పేద విద్యార్థులకు సహాయం అందించాలని మరియు ఇతర సంక్షేమ, సేవా కార్యక్రమాలను నిర్వహించాలని తీర్మానించారు.

నూతన కార్యవర్గ సభ్యులు తమ ఎన్నికకు సహకరించిన రెడ్డి జన బాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపట్టి రెడ్డి సామాజిక వర్గ ప్రతిష్టను కాలనీలో ఇనుమడింప చేస్తామని వారు హామీ ఇచ్చారు.

పెరిక సంఘం అభివృద్ధికి అండగా ఉంటాం!



- రాష్ట్ర నాయకుల భరోసా..
- సెంటినరీ కాలనీలో ఘన సన్మానం

రామగిరి జోర్దార్ ప్రతినిధి:సంఘం అభివృద్ధికి ఐక్యతే బలమని, సమష్టి కృషితోనే ఆశించిన లక్ష్యాలను సాధించగలమని పురిగిరి క్షత్రియ (పెరిక) సంఘం రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. రామగిరి మండలంలో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.మంథనిలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యేందుకు విచ్చేసిన పురిగిరి క్షత్రియ (పెరిక) సంఘం రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పోశం, రాష్ట్ర నాయకులు మందా లింగయ్య, సుంకరి ఆనంద్, దాసరి మల్లేశం తదితరులకు సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో మండల పెరిక సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మండల పెరిక సంఘం నాయకులు రాష్ట్ర నాయకుల దృష్టికి స్థానిక సమస్యలు, సంఘం అభివృద్ధికి సంబంధించిన అంశాలను తీసుకెళ్లారు. మండలంలో సంఘానికి సొంత కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, సంఘం అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.మండల నాయకుల విజ్ఞప్తిపై రాష్ట్ర నాయకులు సానుకూలంగా స్పందించారు. రామగిరి మండల పురిగిరి క్షత్రియ సంఘం అభివృద్ధికి తమ పూర్తి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు. సంఘం ఐక్యతను కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. తమకు ఘనంగా సన్మానం చేసిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దుండి మల్లేశ్, గోవిందుల ఆనంద్, జిల్లా నాయకులు బత్తుల రమేష్, సెంటినరీ కాలనీ సంఘం అధ్యక్షులు బుగ్గే కుమార్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, కోశాధికారి కందుల సదయ్య, బుద్దే ఉదయ్, దుండే రవీందర్, చింతం కిరణ్ కుమార్, సందెల కుమార్, బుద్ధి శంకరయ్య, అంకతి నాగన్న, ఉగ్గే కొమురయ్య, కొట్టే భీమన్న, ఉగ్గే నవీన్, ప్రవీణ్, పి. రమేష్, సందెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా

పాత్రికేయులకు ఎస్పీ,కలెక్టర్ శుభాకాంక్షలు



చింతూరు,ఏపీ స్టేట్ జోర్దార్ ప్రతినిధి:జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి ఐపీఎస్,జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పాత్రికేయులు,మీడియా ప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.


ఈ సందర్భంగా ఎస్పీ చక్రవర్తి మాట్లాడుతూ వాస్తవాల వెలికితీత కోసం పాత్రికేయులు చేస్తున్న నిరంతర కృషినైతిక విలువలతో కూడిన వార్తా సేకరణ సమాజాన్ని చైతన్యవంతం చేస్తోందని కొనియాడారు. ప్రజలకు ఉపయోగపడే అంశాల పై వెలుగునిస్తూ తమ బాధ్యతను కొనసా గించాలని ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో, పారదర్శకతను పెంపొందించడంలో, ప్రజలకు సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సమాజానికి పాత్రికేయులు అందిస్తున్న సేవలు, నిబద్ధత అభినంద నీయమని పేర్కొన్నారు.

నాలుగు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి.. డీఆర్డీఏ ఏపీఎం సుధాకర్





(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)వీణవంక మండలంలోని కనపర్తి, మామిడాలపల్లి, ఇప్పలపల్లి, బ్రాహ్మణ పల్లి గ్రామాల్లో డీఆర్డీఏ, ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు మహాకళ ఉమాదేవి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీరామోజు చంద్రమౌళి, మెతుకు కోమల్ రెడ్డి, మండల కుమారస్వామితో పాటు ఉపసర్పంచులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.అలాగే గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మహిళలు, రైతులు, హమాలీ సంఘ నాయకులు, డీఆర్డీఏ ఏపీఎం సుధాకర్, సీసీలు ఘనశ్యామ్, ఆనంద్, వి. తిరుపతి, మామిడి పద్మ, ఎస్. తిరుపతి, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏపీఎం సుధాకర్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావా లని సూచించారు.

తద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. ధాన్యం రవాణా చేసే ట్రాక్టర్ల యజమానులు తప్ప నిసరిగా జీపీఎస్ పరికరాలను ఏర్పాటు చేసుకో వాలని, జీపీఎస్ అనుసంధానం ఉన్న వాహనాల ద్వారా తరలించిన ధాన్యానికే డబ్బులు రైతుల ఖా తాల్లో జమ అవుతాయని స్పష్టం చేశారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం
ఉచిత ఆన్‌లైన్ శిక్షణ పోస్టర్ ఆవిష్కరణ

- మృతుల కుటుంబాలకు రాష్ట్ర పెరిక సంఘం నాయకుల పరామర్శ

రామగిరి జోర్దార్ ప్రతినిధి:నిరుద్యోగ యువతకు ఉద్యోగ సాధనలో చేయూతనివ్వడంతో పాటు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా రాష్ట్ర పెరిక సంఘం నాయకులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఒకవైపు పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అవకాశాన్ని పరిచయం చేయగా, మరోవైపు మృతుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.

యువతకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్

రామగుండం నియోజకవర్గ నిరుద్యోగ యువత పోలీస్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ శిక్షణకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం సెంటినరీ కాలనీలో రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల సాధనలో ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉచిత శిక్షణ ఏర్పాటు చేసిన కందుల సంధ్యారాణిని అభినందించారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాల కోసం 9618195407 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.





అల్లం నారాయణ కుటుంబానికి పరామర్శ

అనంతరం మంథని మండలం గాజులపల్లెలోని మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ కుటుంబాన్ని రాష్ట్ర పెరిక సంఘం నాయకులు పరామర్శించారు. అల్లం బుచ్చమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.అదేవిధంగా రామగిరి మండలం బేగంపేట గ్రామంలో గత నెల హనుమకొండలో జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందిన ముత్తె అరవింద్ కళ్యాణ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన తల్లిదండ్రులతో పాటు సాయి ప్రగతి స్కూల్ అధినేత కళ్యాణి చంద్రమౌళిని ఓదార్చారు. అరవింద్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, రాష్ట్ర నాయకులు మద్దా లింగన్న, దాసరి మల్లేశం, సుంకరి ఆనంద్, పెద్దపల్లి జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు దుండే మల్లేష్, కార్పొరేషన్ అధ్యక్షులు పోతరాజుల అంజయ్య, గోవిందుల ఆనంద్, సెంటినరీ కాలనీ పెరిక సంఘం అధ్యక్షుడు ఉగ్గే కుమార్, కందుల సదయ్య, బత్తుల రమేష్, దుండే రవీందర్, బుద్దే ఉదయ్, చింతం కిరణ్, దొమ్మెటి రవీందర్, అంకతి నాగన్న, ఉగ్గే కొమురయ్య, ప్రవీణ్, నవీన్, బేగంపేట ఉపసర్పంచ్ సందేల రేణుక, కుమార్, కొట్టే భూమన్న, బుద్దే శంకరయ్య, దుండే రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ క్లబ్ నూతన పాలకవర్గానికి
ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సన్మానం

హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ క్లబ్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గ సభ్యులను హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. విజేతలకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్లబ్ సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. అందరినీ కలుపుకొని క్లబ్‌కు మరింత మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ ఎన్నికల్లో వైస్ చైర్మన్‌గా పుల్లూరి ప్రభాకర్ రావు, సెక్రటరీగా కటుకూరి మల్లారెడ్డి, ట్రెజరర్‌గా గర్రెపల్లి శ్రీనివాస్ విజయం సాధించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా అనిల్ ఆకెనపల్లి, ధర్మారెడ్డి గడ్డం, నరసింహారెడ్డి కేసిరెడ్డి, రాజిరెడ్డి మ్యాకల, శ్రవణ్ పొనగంటి ఎన్నికయ్యారు.

అనంతరం నూతన పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తమ విజయానికి అందించిన సహకారం, ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు.

వార్తలు రాసే కలాలకు భరోసా కల్పించాలి!

- పెన్షన్ లేక వృద్ధాప్యంలో జర్నలిస్టుల అవస్థలు.. ప్రభుత్వానికి గళమెత్తిన మీడియా ప్రతినిధులు
- 'పెన్నుకు పెన్షన్' ఉద్యమానికి పెద్దపల్లిలో సంఘీభావం
- 57 ఏళ్లు దాటిన వారికి పింఛన్.. మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్



పెద్దపల్లి, జోర్దార్ ప్రతినిధి:ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల జీవితాలకు మాత్రం భరోసా కల్పించేవారు ఎవరూ లేరా? అక్షరాలతో సమాజాన్ని చైతన్యపరిచే కలాలకు వృద్ధాప్యంలో ఆసరా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఏళ్ల తరబడి ప్రజల కోసం పనిచేసిన జర్నలిస్టులు వయసు పైబడిన తర్వాత ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నా వారి సంక్షేమంపై పాలకులు ఎందుకు దృష్టి సారించడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ప్రత్యేక పెన్షన్ పథకం అమలు చేయాలని పెద్దపల్లి జిల్లా జర్నలిస్టులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'పెన్నుకు పెన్షన్'.. జర్నలిస్టుల గొంతుకగా ఉద్యమం

జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పెద్దపల్లి జిల్లాలోని వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు అందజేశారు. తెలుగు ప్రభ దినపత్రిక యాజమాన్యం చేపట్టిన 'పెన్నుకు పెన్షన్' నినాదంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల మద్దతును కూడగడుతున్నారు. అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి నివేదికలు పంపించి పెన్షన్ పథకం అమలు చేయాలన్నది ఈ ఉద్యమ ప్రధాన లక్ష్యం.

మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలి

ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయా కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించడంతో పాటు కుటుంబ సభ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వారి పిల్లలకు విద్యాసంస్థల్లో రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సేవలను గుర్తించి వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

57 ఏళ్లు దాటిన వారికి వృద్ధాప్య భరోసా

జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలుగు ప్రభ పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ బండెల రాజశేఖర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పాటు జర్నలిజం వృత్తిలో కొనసాగిన వారు వయసు పైబడిన తర్వాత పనిచేయలేని పరిస్థితుల్లో కుటుంబ పోషణ భారంగా మారుతోందన్నారు. 57 ఏళ్లు దాటిన సీనియర్ జర్నలిస్టులను గుర్తించి వృద్ధాప్య పింఛన్ తరహాలో నెలవారీ పెన్షన్ అందించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై వికలాంగులుగా మారినవారికి, అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన జర్నలిస్టులకు కూడా వికలాంగుల పెన్షన్ తరహాలో ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం చేపట్టిన 'పెన్నుకు పెన్షన్' ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తరిస్తామని, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సంతకాలు చేసిన వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఒకే వేదికపై జర్నలిస్టు సంఘాల నాయకులు

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, టీఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి సంపత్, డీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్, డీజేఎఫ్‌డబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దార మధు, టీఎస్‌జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సురేష్, సీనియర్ జర్నలిస్టు సబీర్ భాష,

జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు షకీల్, నినాదం స్టాఫ్ రిపోర్టర్ ఈ. వెంకటేష్, సీవీఆర్ రిపోర్టర్, తెలుగు ప్రభ రామ గుండం ఆర్‌సీ ఇన్‌చార్జి సిరిమల మధు, మంథని ఆర్‌సీ ఇన్‌చార్జి కంది కృష్ణారెడ్డి, పెద్దపల్లి ఆర్‌సీ ఇన్‌చార్జి సురేష్, సీనియర్ జర్నలిస్టు దొమ్మేటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమానికి మద్దతుగా సంతకాలు చేసిన వారిలో సీనియర్ జర్నలిస్టు కట్ట నరేంద్ర చారి, టీయూడబ్ల్యూజేఎ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. అశోక్, ఐజేయూ 143 నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంతర్ ప్రకాష్, డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి బెజ్జంకి నరేష్, పెద్దపల్లి మండల అధ్యక్షులు విద్యాసాగర్ రావు, జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కన్నూరి రాజు, జిల్లా అధ్యక్షులు ఎన్నంపల్లి శ్రీనివాస్, తెల ంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు ఆరెల్లి మల్లేష్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిర్రి తిరుపతి, సాక్షి సీనియర్ ఫోటోగ్రాఫర్ సతీష్ రెడ్డి, ఈనాడు సీనియర్ ఫోటోగ్రాఫర్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్ తది తరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చొరవ చూపాలని, పెన్షన్‌ను దయగా కాకుండా వృత్తి సేవలకు గుర్తింపుగా కల్పించాలని ఈ సందర్భంగా జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

వాణిజ్య శాస్త్ర ఉపాధ్యాయ పోస్టు ఖాళీ

- అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం.. ఈ నెల 20 చివరి గడువు

ముత్తారం జోర్దార్ ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం దర్యాపూర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో వాణిజ్య శాస్త్ర ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ డా. కేసరి సంతోష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026--27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక గంటల ఒప్పంద ప్రాతిపదికన ఈ పోస్టును భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు వాణిజ్య శాస్త్రంలో స్నాతకోత్తర పట్టాతో పాటు బోధనా శిక్షణ పట్టా కలిగి ఉండాలి. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు బోధించే అర్హత, సామర్థ్యం ఉండాలని తెలిపారు.అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ స్వీయ వివరాలతో కూడిన దరఖాస్తు, విద్యార్హత ధ్రువపత్రాల నకళ్లతో పాటు పాఠశాలలో నేరుగా సమర్పించాలి. అభ్యర్థులకు ఈ నెల 20, 21 తేదీల్లో బోధనా ప్రదర్శన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 20 చివరి తేదీగా నిర్ణయించారు.మరిన్ని వివరాల కోసం దర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కేసరి సంతోష్ కుమార్‌ను సంప్రదించాలని సూచించారు.

చిట్యాల సీఐ సతీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు
తెలిపిన మిట్టపల్లి సురేందర్



భూపాలపల్లి జోర్దార్ ప్రతినిధి:చిట్యాల సీఐ సతీష్ జన్మదినం సందర్భంగా నంది అవార్డు గ్రహీత, సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సతీష్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమ్మ వేణు, బండపల్లి దేవన్న, పుల్ల సతీష్, అందె కుమార్, సుల్తాన్ రమేష్, పాల శంకర్, దప్పు సత్తి, మిట్టపల్లి సాయిరాం, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి విద్యుత్ ఏఈగా
సంతోష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



- విధుల్లో అలసత్వం వద్దు.. అంకితభావంతో పనిచేయాలి:విద్యుత్ డీఈ ప్రభాకర్
- రత్నాపూర్ సబ్‌స్టేషన్‌లో వినియోగదారుల ఇబ్బందులపై సర్పంచ్ వినతి

రామగిరి జోర్దార్ ప్రతినిధి:రామగిరి మండల విద్యుత్ శాఖ సహాయ ఇంజినీర్‌గా (ఏఈ) కే. సంతోష్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రత్నాపూర్ విద్యుత్ ఉపకేంద్రంలోని కార్యాలయంలో మంథని విద్యుత్ డివిజన్ ఇంజినీర్ వి. ప్రభాకర్ సమక్షంలో ఆయన విధుల్లో చేరారు.ఈ సందర్భంగా డీఈ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం నూతన ఇన్‌చార్జి ఏఈ సంతోష్ రెడ్డితో పాటు డీఈ ప్రభాకర్‌ను విద్యుత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం ఏఈ రాజేందర్, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ మౌలానా, లైన్ ఇన్‌స్పెక్టర్ ఉడుత భూమయ్య, నవీన్, లైన్‌మెన్లు బండారు శివకుమార్, రాజేందర్, ఆకుల శ్రీనివాస్, రమేష్, సహాయ లైన్‌మెన్లు ఈశ్వర్, రాజు, కృష్ణమాచారి, బండి శ్రీనివాస్, రాకేష్, కాంట్రాక్టర్లు గుండ రాదయ్య, చందన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రత్నాపూర్ విద్యుత్ ఉపకేంద్రానికి ప్రత్యేకంగా సెల్‌ఫోన్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విద్యుత్ డీఈ ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఉపకేంద్రంలో సంప్రదింపుల కోసం ఫోన్ సౌకర్యం లేకపోవడంతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

సమస్యను పరిశీలించిన డీఈ త్వరలోనే ఉపకేంద్రానికి సెల్‌ఫోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

జిల్లా అధ్యక్షుడిగా కుమ్ర భీమూవు

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆదిలాబాద్ జిల్లా నాలుగవ మహాసభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన కమిటీ వివరాలను మీడియాకు వెల్లడించారు. జిల్లా అధ్యక్షుడిగా కుమ్ర భీమూవు, ప్రధాన కార్యదర్శిగా కోట్నాక్ సక్కు కోశాధికారిగా పెందూరి గోవిందు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆదివాసీ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. గిరిజన గ్రామాల్లో



కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు

కలెక్టరేట్ ఎదుట ఆశా కార్యకర్తల ధర్నా

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు వారి సేవలను గుర్తించడం లేదని మండిపడ్డారు. ఆశా కార్యకర్తలందరికీ రూ.18 వేలు ఫిక్స్డ్ వేతనం చెల్లించాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబర్



15 నుంచి సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.

ప్రోటోకాల్ విస్మరిస్తున్నారని
బీఆర్ఎస్ సర్పంచుల నిరసన

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సర్పంచులు ఆదిలాబాద్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. చేయూత పెన్షన్ ప్రొసీడింగ్ కాఅలను తమ గ్రామాల్లో ఎలాంటి ప్రోటోకాల్ లేని బిజెపి నాయకులు పంచుతున్నారని ఆరోపించారు. గ్రామంలో ప్రజలు పెన్షన్ల గురించి తమనే ప్రశ్నిస్తారని, బాధ్యత వహించాల్సిన తమను పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ముగిసిన వార్షిక క్రీడా పోటీలు

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్‌లోని ఎం. జె.పి. గురుకుల బాలికల పాఠశాలలో 6 రోజులుగా నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి వార్షిక క్రీడా పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. నవంబర్ 11న ప్రారంభమైన ఈ క్రీడా పోటీల్లో ఉమ్మడి జిల్లా పరిధిలోని 13 ఎం.జె.పి. గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటారు. ముగింపు వేడుకలకు కలెక్టర్ ము



ఖ్యతిథిగా హాజరయ్యారు.

ఎంబిబిఎస్ సీటు సాధించిన
అనన్యను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన కొండపల్లి నరసయ్య-లావణ్య దంపతుల కుమార్తె అనన్య వైద్య విద్య కోర్సు ఎంబీబీఎస్ లో సీటు సాధించిన సందర్భంగా, బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, వారి ఇంట్లో ఆమెను సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు.

అనంతరం చిన్నయ్య, మాట్లాడుతూ, అనన్యను ఆదర్శంగా తీసుకొని స్థానిక యువత, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు ప్రయత్నించాలని, అనన్య రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత చదువులు చదివేందుకు కృషి చేసి ఉన్నత స్థాయిలో ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, పాయవేని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజావాణికి రెండు అర్జీలు
పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష

- ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు

రామగిరి జోర్దార్ ప్రతినిధి:ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం రెండు అర్జీలు అందాయి. రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంఎ ీడీవో బి. శైలజారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పన్నూరు గ్రామ నర్సరీకి సంబంధించిన సమస్యపై ఒక అర్జీ, గృహజ్యోతి పథకానికి సంబంధించిన సమస్యపై మరో అర్జీ అందినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ బీమాపై అవగాహన కల్పించాలి

అనంతరం రామగిరి మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో శైలజారాణి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ నుంచి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. కుటుంబ నమోదు ప్రక్రియ కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకురావాలని సూచించారు. ఈ పథకం





ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. కుటుంబ సభ్యుల్లో ఒకరిని నామినీగా ఎంపిక చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. మండలంలోని ప్రతి కుటుంబం ఈ పథకంపై అవగాహన పెంచుకొని, అర్హత ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

ప్రజావాణికి హాజరైన అధికారులు

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. శైలజారాణి, తహసీల్దార్ పి. సుమన్, మండల పంచాయతీ అధికారి సమ్మిరెడ్డి, వ్యవసాయ అధికారి చి. శ్రీకాంత్, ఉద్యానవన అధికారి బి. భరత్, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు వై. శ్రుతిజ, ఐకేపీ ఏపీఎం డి. పద్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

వర్సిటీ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలను నిర్మిస్తాం



- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎస్‌యూ ముందు అఖిల పక్షం ధర్నా

కరీంనగర్, జోర్దార్ ప్రతినిధి:శాతవాహన యూనివర్సిటీ పరిరక్షణ, అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు జక్కనపల్లి గణేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం శాతవాహన యూనివర్సిటీ గేట్ ముందు అఖిల పక్షం, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. ప్రకృతి సిద్ధమైన ఆహ్లాదకర వాతావరణం కలిగిన శాతవాహన యూనివర్సిటీలోని మహావృక్షాలను పెకిలించి వేస్తున్నారని, కొన్ని మీటర్ల లోతుకు తవ్వి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమానికి పాటుపడాల్సిన వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ శాతవాహన విధ్వంసానికి పాల్పడుతున్నారన్నారు. పోలీస్ పహారాలో విద్యార్థులకు తరగతులు నిర్వహించడం యూనివర్సిటీ అధికారుల నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. శాతవాహన యూనివర్సిటీ అక్రమాలపై ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు బనాయించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. యూనివర్సిటీలో మిగిలిపోయి ఉన్న పీజీ సీట్ ల భక్తికి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించకుండా చోద్యం చూస్తున్నారన్నారు. తద్వారా సీట్లన్నీ ఖాళీగా మిగిలిపోయే అవకాశం ఉందని, అర్హత కలిగిన విద్యార్థులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ విధ్వంసానికి పాల్పడుతున్న వైస్ ఛాన్సలర్, అందుకు సహకరిస్తున్న అధికారులపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యూ జెఏసి చైర్మన్ కరికె మహేష్, దళిత రిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మార్వాడి సుదర్శన్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాంపల్లి అరవింద్, ఎస్‌యూ అధ్యక్షుడు కేశవ్, ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ శివాజీ, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఓంప్రకాష్, సాయి కిరణ్, లక్ష్మణ్ సాయి, రోహిత్, శ్రవణ్, రాకేష్, ఎస్‌యూ ఉపాధ్యక్షుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

మంగళవారం,
నవంబర్ 17 2026

సర్దుబాటు

ఉన్న దానితో సర్దుకుంటే జీవితం ఆనందమే
లేనిదానికి ఆరాటపడితే కన్నీళ్ళే..


జీవనచక్రభ్రమణం
చీకటి వెలుగుల
సంగమం
ప్రతి మనిషి బతుకు కష్టసుఖాలమయం
ఇతరులతో పోల్చుకుంటూ
వారు ధనవంతులు
మేము నిరుపేదలం అనే భావన అసమంజసం..
సహనం,నిస్వార్థం
ప్రేమ
సద్గుణాలుంటే అవే
సిరిసంపదలు
కష్టించి పొందిన సంపాదనలో
సంతృప్తి దాగివుంది
మేడలో ఉన్నా
ఆత్మీయులు లేక
అశాంతితో అలమటించే వారెందరో...
సిరి జూసుకొని మురిసి
అహంభావంతో
ప్రవర్తించే వారికి
దూరంగా ఉండి
తమకున్నంతలో
సర్దుబాటు కావాలి
భార్యాభర్తలు పరుగెత్తి పాలు తాగడం కంటే
నిలబడి నీళ్ళు తాగితే మేలు
డాబు దర్పాలకు
పోయి ఆశగా ఆరాటపడితే కంటతడియారని
బతుకులే...
ఎంత చెట్టుకు అంత గాలి యని
వచ్చిన ఆదాయంతో సమయస్ఫూర్తిగా
మెలిగితే అప్పు కాదు కన్నీళ్ళుండవు
అందమైన జీవితం ఆనందమయం



సిరిపురం వాణిశ్రీ
వి.అధ్యాపకురాలు

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే రూ.2.50 లక్షల విరాళం

● రెడ్డిపల్లి, అచ్చంపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పాడి కౌశిక్ రెడ్డి



(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)వీణవంక మండలం రెడ్డిపల్లి, అచ్చంపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్ల బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారంగా మొత్తం రూ.2.50 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలందరిపై అమ్మవార్ల ఆశీస్సులు ఉండాలని, గ్రామాలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర విజయ-భగవాన్ రెడ్డి, ఉపసర్పంచ్ ఉయ్యాల రాజు - రాణి, పాలక వర్గం, మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచులు పోతుల నర్సయ్య ,సత్య నారాయణ, కొండయ్య ,మాజీ ఎంపిటిసి లక్ష్మీ-భూమయ్య,బిఆర్ఎస్ నాయకులు మూడు గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సెలవు అడగాలంటే జిల్లా కేంద్రానికి వెళ్లాలా..?

● అదనపు పాలనాధికారిని కలవాలా ?

● ఉత్తర్వులు ఒకటి.. ఆదేశాలు మరొకటి..!

స్పష్టమైన ఉత్తర్వులు ఉండగా కొత్త ఆంక్షలెందుకు..?
ఉపాధ్యాయుల సెలవు మంజూరుకు డెబ్భైవ సంఖ్య ప్రభుత్వ ఉత్తర్వులో స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. ఏ సెలవును ఎవరు మంజూరు చేయాలో అందులోనే నిర్దేశించారు.
అయినా కొన్ని జిల్లాల్లో సెలవు కోసం తప్పనిసరిగా అదనపు జిల్లా పాలనాధికారి అనుమతి తీసుకోవాలని ఆదేశిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉత్తర్వులు ఉండగా జిల్లా స్థాయిలో కొత్త నిబంధనలు రూపొందించే అధికారం ఎక్కడి నుంచి వచ్చిందని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు.

ఆచరణ సాధ్యమేనా..?
ఒక్కో జిల్లాలో వేలాది మంది ఉపాధ్యాయులు ఉంటారు. ప్రతి దరఖాస్తును అదనపు జిల్లా పాలనాధికారి వద్దనే మంజూరు చేయడం ఆచరణ సాధ్యమేనా అని ప్రశ్నిస్తున్నారు. ఆదేశాలు పాటించకపోతే క్రమశిక్షణ నిబంధనల ప్రకారం చర్యలు అని హెచ్చరించడం మరింత ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు.

గత అనుభవం గుర్తు చేస్తున్న వారు
గతంలో ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా శాఖలో ఒక భారత పాలనా సేవ అధికారి వైఖరి వల్ల సుమారు రెండున్నర లక్షల మంది ఉపాధ్యాయుల్లో అసంతృప్తి పెరిగిందని ఉపాధ్యాయ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. ఉద్యోగుల ఆవేదనను నిర్లక్ష్యం చేస్తే అది ప్రభుత్వంపై వ్యతిరేకతగా మారుతుందని చెబుతున్నారు.

ముగింపు
ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరుకావాలి, పాఠశాలల్లో క్రమశిక్షణ ఉండాలి. దీనిపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదు. కానీ క్రమశిక్షణ పేరుతో ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా కొత్త ఆంక్షలు విధించడం సరికాదని, అధికారుల వైఖరి నిబంధనలకు అనుగుణంగా, గౌరవప్రదంగా ఉండాలని వారు కోరుతున్నారు.

మానేటి ప్రతాపరెడ్డి
కరీంనగర్

పిల్లల ప్రజావాణికి 12 ఫిర్యాదులు

● ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తల్లి, కుమార్తెకు స్వధార్ హోమ్‌లో ఆశ్రయం



వరంగల్,జోర్దార్ ప్రతినిధి:బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తెలిపిన వివరాల ప్రకారం ఈ కార్యక్రమానికి మొత్తం 12 ఫిర్యాదులు అందాయి.
వీటిలో అనాథ బాలలకు స్పాన్సర్‌షిప్ ఆర్థిక సహాయం, పేద విద్యార్థులకు హాస్టల్ వసతి, వికలాంగుల పెన్షన్లు, సదరం ధ్రువపత్రం తదితర సమస్యలపై బాలలు, తల్లిదండ్రులు వినతులు సమర్పించారు.
ఈ సందర్భంగా భర్తను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుమార్తె చదువును కొనసాగించలేక, కనీస ఆహారం కూడా పొందలేని పరిస్థితిలో ఉన్న వరంగల్ స్టేషన్ రోడ్డుకు చెందిన మహిళ సమస్యను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, బాలల పరిరక్షణ అధికారి బత్తిని కళ్యాణి, బాలల సంక్షేమ సమితి సభ్యులు స్పందించి తల్లీకుమార్తెలను స్వధార్ హోమ్‌కు తరలించారు. బాలిక చదువు కొనసాగించడంతో పాటు తల్లి ఆరోగ్యం కుదుటపడే వరకు ఆశ్రయం కల్పించాలని ఆదేశించారు.
బాలల సమస్యల పరిష్కారం, రక్షణ, విద్య, వైద్య సదుపాయాలు కల్పించేందుకు పిల్లల ప్రజావాణి వేదికగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, షేర్ ఎన్జీవో సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:
తాండూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సుమారు 1,100 మంది అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 19న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా వృద్ధులు,దివ్యాంగులు, ఒంటరి మహిళలు,ఇతర అర్హులైన పేదలకు ఆత్మగౌరవంతో జీవించేందుకు కల్పించే సామాజిక భరోసా అని పేర్కొన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ,అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందన్నారు. పేదలకు కష్టకాలంలో అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనిత,మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి, కమిషనర్ రాకేష్, తహసీల్దార్ తారా సింగ్, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

డేట్స్ ఆపిల్ ఖీర్

ఆపిల్ పండును చిన్నచిన్న ముక్కలుగా కోయాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి అరకప్పు నీళ్లు పోసి ఆపిల్ ముక్కలు, ఒక టీస్పూన్ చక్కెర వేసి పది నిమిషాలపాటు సన్నని మంటపై ఉడికించి పక్కనపెట్టాలి. గింజ తీసిన ఖర్జూరాలను మిక్సీలో మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. స్టవ్‌మీద మందపాటి గిన్నెపెట్టి పాలు, చక్కెర వేసి సన్నని మంటపై కలుపుతూ మరిగించాలి. పాలు చిక్కగా అయ్యాక ఖర్జూర పేస్ట్, యాలకుల పొడి వేసి మరికాసేపు ఉడికించాలి. ఖీర్ సిద్ధం

కాళేశ్వరం శోభతో వెలుగొందిన భీమన్న క్షేత్రం

● కార్తీక సోమవారం వేళ.. కోటి సోమవారం పర్వదినం.. భక్తిశ్రద్ధలతో మార్మోగిన వేములవాడ క్షేత్రం!



వేములవాడ, జోర్దార్ ప్రతినిధి :-
తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ముఖ్యంగా తొలి కార్తీక సోమవారం కోటి సోమవారం పర్వదినం కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి సేవలో పాల్గొన్నారు.
శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజుగా భావించే కార్తీక సోమవారం నాడు భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్తీక దీపారాధన, ఉపవాసాలు, దానధర్మాలు చేయడం ద్వారా శివుని అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.
ముఖ్యంగా మహిళలు రాజన్న ఆలయ పరిసరాల్లో కార్తీక దీపాలను వెలిగించి, దీపకాంతుల మధ్య శివనామస్మరణ చేస్తూ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని రాజన్నను వేడుకున్నారు.
కార్తీక మాస తొలి సోమవారం కావడంతో వేములవాడ రాజన్న క్షేత్రం శివనామస్మరణతో, భక్తుల ఆధ్యాత్మిక సందడితో ప్రత్యేక శోభను సంతరించుకుంది

ఘనంగా జనగాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుక

(హనుమకొండ జోర్దార్ ప్రతినిధి)జనగాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, జనగామలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని వేడుకలను పుర స్కరించుకొని ఆంటీ మైక్రోబియన్ నిరోధకత మరియు యాంటీబయాటిక్ నిరోధకత ఔషధాల బాధ్యతాయుత వినియోగం, మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు ఫార్మసిస్టుల సామాజిక బాధ్యతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఆచార్యులు కృష్ణవేణి మరియు గాదే సమ్మయ్య లు మాట్లాడుతూ, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా టి బి డ్రగ్ రెస్టారెంట్స్ వస్తుంది కనుక మల్టీ డ్రగ్ తెరపి ఇవ్వడం జరుగుతుందనీ రైట్ మెడిసిన్, రైట్ డోస్, రైట్ టైం లో, రైట్ పర్సన్ కు అందించినచో సంపూర్ణంగా పేషంటు నయమయ్యే అవకాశం ఉంటుందని వైద్యుల సూచన లేకుండా యాంటీబయాటిక్ మరియు ఆంటీ మైక్రోబియల్ వంటి మందులను ఉపయోగించడం వల్ల యాంటీ మైక్రోబియల్ మరియు యాంటీబయాటిక్ నిరోధకత పెరిగి భవిష్యత్తులో సాధారణ ఇన్ఫెక్షన్లకు కూడా చికిత్స చేయడం కష్టతరమవుతుందని వివరించారు. ప్రజలకు సరైన ఔషధ వినియోగంపై అవగాహన కల్పించడం ప్రతి ఫార్మసిస్ట్ బాధ్యత అని తెలిపారు.
ఫార్మసీ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగశాలల్లో ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నూతన ఔషధాల ఆవిష్కరణకు శాస్త్రీయ పరిశోధన, నిరంతర అధ్యయనం, నిజాయితీతో కూడిన ప్రయోగాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఒక కొత్త ఔషధం ప్రయోగశాల నుంచి ప్రజలకు చేరే వరకు వివిధ విభాగాల నిపుణుల సమష్టి కృషి అవసరమని వివరించారు.



అలాగే మాదకద్రవ్యాల దుర్వినియోగం యువత భవిష్యత్తును, కుటుంబాల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఫార్మసీ విద్యార్థులు సమాజంలో ఔషధాల దుర్వినియోగం, యాంటీబయాటిక్ నిరోధకత మరియు మాదకద్రవ్యాల ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా యాంటీబయాటిక్స్‌ను మరియు ఆంటీ మైక్రోబియన్ ఏజెంట్స్ వైద్యుల సూచన మేరకే ఉపయోగించాలని, మిగిలిపోయిన మందులను స్వయంగా వినియోగించకూడదని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అవసరమైన టీకాలు వేయించుకోవాలని సూచించారు.
ఫార్మసిస్ట్ వృత్తి గౌరవాన్ని కాపాడుతూ, తమ వృత్తిపరమైన అర్హతలను ఇతరులకు దుర్వినియోగం చేయడానికి అవకాశం ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విద్యార్థులకు సందేశమిచ్చారు.
"యాంటీబయాటిక్స్‌ను వివేకంతో ఉపయోగించండి-వాటి శక్తిని భవిష్యత్తు తరాల కోసం కాపాడండి. మాదకద్రవ్యాలకు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి" క్యాప్సర్, గుండె జబ్బులు, బ్యాక్టీరియల్ రెసిస్టెంట్ టూ ఆంటీబయాటిక్స్ వంటి వ్యాధులకు కారణము వాతావరణంలో కలిగే మార్పులు మరియు ఫుడ్ లో కలిపే ఆడిటివ్స్ కెమికల్స్ వలన ప్రాణాంతకమైన వ్యాధులు రోజురోజుకు పెరుగుతున్నాయని, గ్రామములలో పనిచేస్తున్నటు వంటి ఆర్ఎంపీ డాక్టర్స్ మరి ఎవరైతే మందుల షాపుల్లో అర్హత లేకుండా విక్రయిస్తున్నారో వారి వలన ఆరోగ్య భద్రతకు ముప్పు కలిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ మరియు క్లినికల్ ఫార్మసిస్ట్ కలిసి సంపూర్ణమైన ఆరోగ్యాన్ని నిర్మించవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ బి విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది , వైర్మన్ డాక్టర్ లవ కుమార్ రెడ్డి అధ్యాపకులు, ఫార్మసీ విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు అండగానిలిచిన టీఆర్ ఎస్.!



● సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని.

● ఎస్ స్వప్నటీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు



(పెద్దపల్లి: జోర్దర్ ప్రతినిధి)ఆశా వర్కర్లను గోసపుచ్చుకుంటున్న సర్కార్ వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలి. పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ధర్నాకు దిగారు.వారికి మద్దతు తెలిపిన టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు సిరవేణి స్వప్న హాజరై మాట్లాడారు.ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆమె కలెక్టరేట్ లో దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు.ఈ ధర్నాకు టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సిరవేణి స్వప్న మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వైద్య ఆరోగ్య శాఖలోనే ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. అలాంటి ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు.ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు తమ పార్టీ అండగా ఉంటుందని, వారి పోరాటానికి పూర్తి మద్దతు తెలుపుతున్నామని స్వప్న పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సాగర్లు వాసవి , మల్లికార్జున శ్రీకాంత్ కర్యకర్తలు,వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

సగరుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి



● బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి..

● సగర ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలి

(కరీంనగర్ జోర్దర్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర సగర సంఘం పిలుపు మేరకు సగరుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేపట్టారు. సగరుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు ఇవే..

● సగరులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి.

● సగర ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలి.

● 50 ఏళ్లు దాటిన సగర కార్మికులకు పింఛను సదుపాయం కల్పించాలి.

● నిర్మాణ రంగంలో కాంట్రాక్టు పనుల్లో సగరులకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.

● సగరుల ఆత్మగౌరవ ప్రతీక అయిన శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించాలి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం కోశాధికారి కానిగంటి శ్రీనివాస్ సగర, రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు జ్యోతి మల్లయ్య సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర, కొల్లూరి బిక్షపతి సగర, దేవునూరి రాజేందర్ సగర, హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు యంజాల వాసు సగరతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల సగర సంఘాల నాయకులు, మహిళా ప్రతినిధులు, యువకులు, సగర బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాసిపేట 1వ గని పై పర్యావరణ కార్యక్రమాలు చాలా బాగున్నాయి

● ఐ ఎఫ్ ఎస్ సి హెచ్, అధికారి బాలమణి.



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:మందమరి ఏరియాలోని కాసిపేట 1వ గనిపై అధికారులు చేపడుతున్న పర్యావరణ కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని, ఆసిఫాబాద్ ఐఎఫ్ ఎస్ సీ ఎచ్, అధికారి బాల మణి అన్నారు.
సోమవారం గనిని సందర్శించిన సందర్భంగా గని మేనేజర్ సతీశ్,తదితర సిబ్బంది స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు,అనంతరం గని పరిసరాలను సందర్శించి పర్యావరణం కోసం చేపడుతున్న పచ్చని చెట్ల పెంపకం, వన్యప్రాణుల చిత్రాలు, ఎంతో బాగున్నాయని ప్రశంసించారు. పనిస్తలాలను సందర్శించి కార్మికులతో మాట్లాడుతూ, నల్ల బంగారాన్ని బయటకు తీస్తూ, రాష్ట్రానికి విద్యుత్ వెలుగులను అందిస్తున్న ఉద్యోగులను ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలోగని రక్షణ అధికారి సురేష్,సర్వేయర్ రవీందర్,సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్, తదితరులు పాల్గొన్నారు.

బాల్యం-భవితకు బంగారు బాటలు



పసిపాపల చిరునవ్వులో ప్రకృతి సౌందర్యం...
పసిహృదయాల స్పందనలో స్వచ్ఛమైన ప్రేమాను రాగం... కల్మషమెరుగని మనసులు... కపట మెరుగని మాటలు... భేదభావాలు తెలియని భావాలు...
ద్వేషమెరుగని హృదయాలు... ఇదే కదా బాల్యం అంటే... దేవుడు భూమిపై రాసిన అందమైన కవిత్వం అంటే!

పిల్లల మనసులు తెల్లని కాగితాలు, మన ఆలోచనలు వాటిపై చెరగని అక్షరాలు.
మనం నేర్పే ప్రతి మాట ఒక పాఠమైతే, మనం చూపే ప్రతి ప్రవర్తన ఒక ఆదర్శం.
మనం నాటే ప్రతి మంచి ఆలోచన రేపటి వారి జీవితంలో మహావృక్షమై ఎదుగుతుంది!

అందుకే బాల్యం ఒక అమూల్యమైన వరం, పిల్లలు దేవుడిచ్చిన అపురూపమైన కానుకలు.
వారి నవ్వుల్లో వెయ్యి వసంతాల సౌందర్యం, వారి ఎదుగుదలలో దేశ భవిష్యత్తు వైభవం!

పిల్లలంటే అమితమైన ప్రేమ... పసిమనసులంటే అంతులేని మమకారం...
ఎక్కడ చిన్నారులు కనిపించినా ఆప్యాయంగా పలకరించి, వారితో మమేకమై, వారి నవ్వుల్లో తన ఆనందాన్ని వెతుక్కున్న మహోన్నత వ్యక్తిత్వం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూది!

ఆయన జన్మదినమైన నవంబర్ 14ను భారత దేశం బాలల దినోత్సవంగా జరుపుకుంటోంది. ఇది కేవలం ఒక వేడుక కాదు... బాల్యాన్ని ప్రేమించాలనే ఒక సందేశం
బాలల భవిష్యత్తును తీర్చిదిద్దాలనే ఒక సంకల్పం!

నేటి బాలలే రేపటి పౌరులు, నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు, నేటి చిన్నారులే రేపటి నాయకులు, వారి చేతుల్లోనే భారతదేశ ప్రగతి రథచక్రాలు!

కానీ... నేటి సమాజం మనకు
ఒక ప్రశ్న సంధిస్తోంది!

విద్య పెరుగుతోంది...
విజ్ఞానం విస్తరిస్తోంది... సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది...
కానీ ఎక్కడో మానవీయ విలువలు మసకబారుతున్నాయి.
పెద్దల పట్ల గౌరవం తగ్గుతోంది, మాటల్లో మర్యాద మాయమవుతోంది, ప్రవర్తనలో క్రమశిక్షణ కనుమరుగవుతోంది. మన సంస్కృతి, సంప్రదాయాలకు దూరమవుతూ విచ్చలవిడితనమే స్వేచ్ఛ అనుకునే ధోరణి యువతలో అక్కడక్కడా కనిపించడం ఆందోళనకరం!

మార్కులు సాధించడం మాత్రమే విద్య కాదు
మంచి మనిషిగా ఎదగడమే అసలైన విద్య!
పుస్తకాలు చదవడం మాత్రమే విజ్ఞానం కాదు, పరుల మనసును అర్థం చేసుకోవడమే నిజమైన సంస్కారం!
ఉన్నత పదవులు అధిరోహించడం మాత్రమే విజయం కాదు,
ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడమే అసలైన గెలుపు!

అందుకే తల్లిదండ్రులారా... ఒక్కసారి ఆలోచించండి! పిల్లలకు ఆస్తులు కూడబెట్టడం కంటే మంచి అలవాట్లను వారసత్వంగా అందించండి. విలువైన బహుమతులు ఇవ్వడం కంటే విలువలతో కూడిన జీవితాన్ని నేర్పించండి. వారి కోరికలకు రెక్కలు ఇవ్వండి, వారి ప్రవర్తనకు క్రమశిక్షణ నేర్పండి, వారి స్వేచ్ఛకు బాధ్యతను జోడించండి!

గురువులారా... మీ బాధ్యత మరింత మహోన్నతమైనది!
మీ చేతిలోని చాక్‌పీస్‌తో అక్షరాలనే కాదు, వారి జీవితాలకు దిశానిర్దేశం చేయాలి. పాఠ్యాంశాలనే కాదు, మానవీయ విలువలనూ బోధించాలి. వారి మేధస్సుకు పదును పెట్టడమే కాదు, వారి హృదయాల్లో మానవత్వాన్ని నింపాలి. తప్పును సరిదిద్ది, ప్రతిభను ప్రోత్సహించి, ప్రతి విద్యార్థిలో ఒక గొప్ప వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించాలి!

ఎందుకంటే...

ఒక బాలుడిని తీర్చిదిద్దితే ఒక కుటుంబం వెలుగుతుంది, ఒక విద్యార్థిని సంస్కరిస్తే ఒక సమాజం మారుతుంది, ఒక తరాన్ని సన్మార్గంలో నడిపిస్తే ఒక దేశం తలెత్తుకుంటుంది!

బాల్యం వికసించాలి...
బాలల మేధస్సు ప్రకాశించాలి... వారి హృదయాల్లో మానవత్వం పరిమళించాలి...
వారి అడుగుల్లో దేశభక్తి ప్రతిధ్వనించాలి...
వారి ఆలోచనల్లో సమాజ శ్రేయస్సు తొణికిసలాడాలి...

బాలల నవ్వులు దేశానికి అలంకారం కావాలి,
బాలల విజ్ఞానం దేశానికి ఆయుధం కావాలి,
బాలల సంస్కారం సమాజానికి ఆదర్శం కావాలి,
బాలల ప్రతిభ భారతదేశానికి కీర్తి కిరీటం కావాలి!

రండి... ఈ బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల చేతుల్లో కేవలం బొమ్మలు కాదు... భవిష్యత్తును అందిద్దాం!
వారి మెదళ్లలో కేవలం మార్కులు కాదు... మానవీయ విలువలు నింపుదాం!
వారి కళ్లలో కేవలం కలలు కాదు... ఆ కలలను నిజం చేసే ధైర్యాన్ని నింపుదాం!

ఎందుకంటే పిల్లలు మన ఇంటి సొత్తు మాత్రమే కాదు...
ఈ దేశపు అమూల్యమైన సంపద!
వారి భవిష్యత్తు మన బాధ్యత మాత్రమే కాదు...
భారతదేశ భవితవ్యానికి మనమిచ్చే భరోసా!!



దేశిని శ్రీధర్ గౌడ్
హనుమకొండ

మనిషి నుండే మరమనిషి నేర్చుకుంది

(గల్పిక)

అది చైనాలోని హువాన్ నగరంలో. ఓ బహుల అంతస్తుల భవనము
"చుంగంచుంగ్" హోటల్ అండ్ రెస్టారెంటు, అని షాడో డిజైనింగ్ లో నేమ్ బోర్డు మిరిమిట్లుగొలిపే డెకరేషన్ లైటింగ్ లో మెరిసిపోతుంది.
విజిటర్స్ అంతా లిఫ్టులో వస్తూ.. పోతున్నారు . ఏడవ అంతస్థులో రెస్టారెంటు. పాలరాతిమీద రూమంతా తివాచి పరిచారు, పైన రౌండు టేబుల్స్ ఒక్కో టేబుల్ పైన నలుగురికి సర్వ్ చేసేట్లు. ఏర్పాటుచేశారు.
అదేంచిత్రమో ఒక్కబేరర్ కూడా కన్పించడంలేదు. హాలులో ఒకరోబో సర్వ్ చేస్తూకనిపించింది...ఈ అధునాతన కాలంలో. సర్వ్ చేసే బేరర్లు గా మనుషులను... వారి జీతబత్యాలకు బయపడి ప్రత్యామ్నయంగా ఈ రోబోలనే ప్రతి రంగంలో వాడుచున్నారు... నిరంతరం పనులలో సతమతమై అలిసిపోతున్న మనుషులకు.... కృత్రిమమేధ. మరమనుషుల సేవ అవశ్యమనిపించిందేమో. పని ఒత్తిడి భరించని మనుషులకు బదులు గా మరమనుషులే నయమనుకున్నారేమో..
ఆ రెస్టారెంటు యాజమాన్యం.!
రోబోల సేవలు వాడుతున్నారు.

"చికెన్ బిర్యాని, మటన్ మంచూరియా, రొయ్యల రోస్టు, పీతల పేస్టు, కప్పల చారు, పాముల వేపుడు....తిమింగలముల. కర్రీ...ఎన్ని వెరైటీలో....ఆందులో ఇంటర్నేషనల్ రెస్టారెంటు... ఎప్పుడు విజిటర్స్ ఏ టేబుల్ చూసినా ఖాలీగా కనిపించడంలేదు...
అందులో రోబోల సేవలు..ఐతేనేం...కొన్ని రోజులకు రోబోలు కూడా అలిసిపోతున్నవి.... వీటి పనిలో... పాస్ట్ నెస్ .కాస్త తగ్గిపోతున్నది... క్షణం తీరికలేకుండా....ఆర్డర్ ఆచేసిన ఐటమ్స్ విజి టర్స్‌కి చేరవేతలో భాగంగా. ఓకరోబోలో ఎర్రర్ చూపించి ఆగిపోయింది.
రోబో డిస్ ప్లే పైన ఓవర్ లోడ్ అని చూఎ స్తున్నది.. కౌంటర్ దగ్గర ఉన్న రోబో కంట్రోల్స్‌ను. రిసెట్ చేశారు.. స్టార్టు యువర్ వర్క్ అంటూ.ఈసారి రోబో. స్వతహాగా. ఆలోచించింది.
నా స్థానంలో ఓ మనిషి ఈ పనిలో ఉంటే,, అలసిపోతే. ఏం చేసేవాడని...
వెంటనే... రోబోలో ఏఐ....
సూసైడై అని. ఆన్సర్ ఇచ్చింది...
అంతే... క్షణాలలో... రెస్టారెంటు. ఔట్ సైడ్ వాల్ గ్లాస్ పగిలింది... రోబో శకలాలు. బహుళం తస్థుల భవనం క్రింద దీనంగా కనిపిస్తున్నాయి... భవనం నుండి దూకిన విగతజీవివోలె...



జాగిరి యాదగిరి,గోదావరిఖని.
9949258231

గణిత ప్రతిభకు వేదిక.. రామానుజన్ ఒలింపియాడ్

- అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ నుంచి 41 మంది విద్యార్థులు తుది దశకు ఎంపిక
- తుది దశ పరీక్షలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు గణిత ప్రతిభలో సత్తా చాటారు. రామచంద్రాపురానికి చెందిన రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ గణిత ప్రతిభా అన్వేషణ పోటీల్లో భాగంగా నిర్వహించిన రామానుజన్ గణిత ఒలింపియాడ్ తుది దశకు అల్ఫోర్స్ పాఠశాల నుంచి ఏకంగా 41 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.
ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గణిత ఒలింపియాడ్‌లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెరగడంతో పాటు తార్కిక, విశ్లేషణాత్మక ఆలోచనా శక్తి అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. క్లిష్టమైన సమస్యలను వేగంగా, సులభంగా పరిష్కరించే నైపుణ్యం అలవడుతుందని తెలిపారు.
ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన పోటీ మనస్తత్వాన్ని అలవర్చుతాయని అన్నారు. గణితంలో ప్రత్యేక ప్రతిభ కలిగిన విద్యార్థులు తమ సామర్థ్యాన్ని నిరూపించుకునేందుకు ఇవి గొప్ప వేదికలని పేర్కొన్నారు.
గణిత మేధావి రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు అల్ఫోర్స్ విద్యాసంస్థలు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నాయని తెలిపారు. ఈ నెల 15న పాఠశాలలో నిర్వహించిన తుది దశ పరీక్షలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని, మంచి ఫలితాలు సాధిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధుడి హత్య కేసును ఛేదించిన జైనథ్ పోలీసులు



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:చెంపపై కొట్టాడనే కక్షతో జైనథ్‌కు చెందిన గట్టు నారాయణ (65)ను ఇద్దరు వ్యక్తులు పథకం ప్రకారం హత్య చేశారు. ఈ నెల 7న జరిగిన ఈ ఘటనకు సంబంధించిన కేసును జైనథ్ పోలీసులు ఛేదించారు. సీఐ శ్రావణ్‌కుమార్, ఎస్సై గౌతం పవార్ వివరాలు వెల్లడించారు.జైనథ్‌కు చెందిన ఇప్ప ఈశ్వర్, తోయగూడకు చెందిన పెరిక తిరుపతి చిన్ననాటి స్నేహితులు. ఈ నెల 6న మద్యం మత్తులో ఉన్న నారాయణ, తిరుపతి భుజం తగలడంతో అతడిని దూషించి చెంపపై కొట్టి వెళ్లిపోయాడు. దీంతో కక్ష పెంచుకున్న తిరుపతి, ఈశ్వర్‌తో కలిసి నారాయణను హత్య చేయాలని నిర్ణయించు కున్నారు. ద్విచక్రవాహనం బ్రేక్ కేబుల్ వైరు తీసుకొని నారాయణ కోసం కాపుకాసి, రాత్రి 9.30 గంటల సమయంలో అతడిని వెంబడించి పత్తి చేను లోకి లాక్కెళ్లారు. ముఖం, పొట్టపై దాడి చేసి, కేబుల్ వైరుతో గొంతు బిగించి హత్య చేశారు. తమపై అనుమానం రాకుండా మరుసటి రోజు వరకు అక్కడే ఉండి అనంతరం వెళ్లిపోయినట్లు పోలీసులు వెల్లడించారు.

కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన
ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి సుధాకర్



- తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని కొనియాడుతూ ఘన సన్మానం

(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి, బీఆర్ఎస్ నాయకులు పల్లకొండ సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటం, నాయకత్వం, కృషిని సుధాకర్ కొనియాడారు. అనంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, ఎరుకలతో పాటు బడుగు, బలహీన వర్గాల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై చర్చించారు.
తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక న్యాయం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తామని సుధాకర్ తెలిపారు.

ఉపాధి హామీ కూలీల సమస్యను పరిష్కరించాలి



- కూలీల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు కాక ఇబ్బందులు

ముత్తారం,జోర్దార్ ప్రతినిధి:మంథని మండలంలోని ముత్తారం మండలం పోతారం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న సుమారు 70 మంది కూలీల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో వారి పనిదినాలు తిరస్కరణకు గురయ్యాయని మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను తెలిపారు.
దీంతో కూలీలు ఉపాధి కోల్పో యి ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యపై గ్రామ కార్యదర్శిని అడిగినా సరైన సమాధానం రావడం లేదని ఆరోపించారు. మండల, జిల్లా అధికారులు వెంటనే స్పందించి కూలీల సమస్యను పరిష్కారించాలని,లేనిపక్షంలో ధర్నా చేపడతామని ఊట్ల శ్రీను హెచ్చరించారు.

వీణవంక డిప్యూటీ తహసీల్దార్‌గా గమన్ నియామకం



- నూతన డీటీకి ఆహ్వానం పలికిన రెవెన్యూ అధికారులు

(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)వీణవంక మండలానికి నూతన డిప్యూటీ తహసీల్దార్ (డీటీ)గా గమన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు), రెవెన్యూ సిబ్బంది నూతన డిప్యూటీ తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలంలో రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.

సింగరేణి విశ్రాంత కార్మికులు సెల్ ఫోన్ ద్వారానే
లైఫ్ సర్టిఫికేట్ పంపించవచ్చు



- సీ ఎం పి ఎఫ్ రీజినల్ కమిషనర్, గోవర్ధన్.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:సింగరేణి విశ్రాంత కార్మికులు ప్రతి సంవత్సరం పంపించే లైఫ్ సర్టిఫికెట్లను సెల్ఫోన్ ద్వారానే పంపించవచ్చని, సి ఎం పి ఎఫ్, రీజనల్ కమిషనర్ గోవర్ధన్ అన్నారు.
సోమవారం కొమురం భీమ్ జిల్లా
రెబ్బెన మండల గోలేటి టౌన్ షిఫ్ జీ ఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ,విశ్రాంత ఉద్యోగులకు డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించడానికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది కార్మికులు పాల్గొని సమస్యలను విని వారి సమస్యలను వివరించగా సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్మికులు తమ సమస్యలను పర్సనల్ మేనేజర్ జిఎం ద్వారా విన్నవిస్తే తప్పనిసరిగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
వేయి రూపాయల లోపు సీఎం పిఎఫ్ పెన్షన్ లోను తీసుకునేవారు సంప్రదిస్తే వెయ్యి రూపాయలు ప్రతినెల మీ అకౌంట్లో వేసే విధంగా చూస్తామనితెలిపారు.ఇకపై పెన్సన్, రినివల్ మీసేవ కేంద్రాల్లో మాత్రమే కాకుండా, విశ్రాంత ఉద్యోగులు తమ సెల్ ఫోన్ ద్వారా చేసుకోవచ్చని చూపించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ దేవరకొండ కిరణ్ బాబు, ఎస్ ఓ టు జి ఎం ఇ.స్వామిరాజు, సీనియర్ పర్సనల్ అధికారి రజినికుమార్, విశ్రాంత ఉద్యోగులవెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బూడిది గోపాలకృష్ణ , గుర్రపు గంగయ్య,
దుర్గం శంకర్, ఎం లక్ష్మీనారాయణ, ఎండి మజారుద్దీన్, పోషం, బండి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

శనిగరం పురాతన శివాలయంలో
వైభవంగా కార్తీక దీపోత్సవం



- పురాతన ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలి
- పునర్నిర్మాణ పనులు చేపట్టాలి

కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి:కార్తీక కోటి సోమవారం సందర్భంగా హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలోని పురాతన శివాలయంలో కార్తీక దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శివనామస్మరణతో దీపాలను వెలిగించారు.గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఎంతో చరిత్ర, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పురాతన శివాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి అభివృద్ధి చేయాలని, భావితరాలకు ఈ ఆలయాన్ని వారసత్వ సంపదగా అందించాలని పేర్కొన్నారు.ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు,దాతలు స్పందించి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ దూడ శ్రీకాంత్, మాదాసి శ్రీరామ్, మచ్చిక శ్రీకాంత్, రాజేందర్, బండి రమేష్, దూడ రమేష్, జయంత్ తదితరులు

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224